

# నేటినిజం

తెలుగు దినపత్రిక




website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 20-10-2020 RNI No.52865/93-Postal No\.H/SD/258/2018-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక:67 పేజీలు:4 వెల: రూ.1/-


# జాతీయ విద్యావిధానంతో మార్పు

### ఉద్యోగ అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దే యత్నం
### మైసూర్ వర్సిటీ స్నాతకోత్సవంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): నూతన జాతీయ విద్యా విధానంవల్ల దేశ విద్యా వ్యవస్థలో ప్రాథమిక మార్పు జరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. మైసూర్ యూనివర్సిటీ స్నాతకోత్సవం సందర్భంగా ఆయన వర్చువల్ సందేశం వినిపించారు. మన యువతను మరింత సమర్థవంతంగా మార్చేందుకు.. బహుళ పద్ధతిలో విద్యార్థులపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగ అవసరాలకు తగినట్లు యువతను తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. కొత్త విద్యాసంస్థలను ఓపెన్ చేయడమే ఎన్ఈపీ లక్ష్యం కాదని, పరిపాలనలోనూ సంస్కరణలు తీసుకురానున్నట్లు ఆయన చెప్పారు. ఐఐఎంలకు మరిన్ని అధికారాలు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. విద్యావ్యవస్థలో మరింత పారదర్శకత కోసమే నేషనల్ మెడికల్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధాని తెలిపారు. కోవిడ్19 నేపథ్యంలో కొన్ని నిబంధనలు ఉన్నాయని, కానీ విద్యార్థుల్లో మాత్రం ఉత్సాహం తగ్గలేదన్నారు. వర్షాల వల్ల దెబ్బతిన కుటుంబాలను సానుభూతి తెలుపుతున్నట్లు ప్రధాని ప్రకటించారు. బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# వరద బాధితులను ఆదుకునేందుకు 550 కోట్లు

### ఇంటికి పదివేల ఆర్థిక సాయం అందిస్తామన్న కెసిఆర్
### కూలిన ప్రతి ఇంటికి లక్ష చొప్పున పరిహారం ప్రకటన

హైదరాబాద్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): కుండపోత వర్షాలు, భారీ వరదలకు అతలాకుతలమైన హైదరాబాద్ ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారు. భారీ ప్యాకేజీని ప్రకటిస్తూ నిధుల విడుదలకు ఆదేశించారు. ఈ మేరకు వరద బాధితులను ఆదుకునేందుకు మున్సిపల్ శాఖకు ప్రభుత్వం రూ. 550 కోట్లు తక్షణం విడుదల చేస్తుందని సీఎం కేసీఆర్ తెలిపారు. వరద నీటి ప్రభావానికి గురైన హైదరాబాద్ నగరంలోని ప్రతి ఇంటికి రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. ఈ ఆర్థిక సాయం మంగళవారం ఉదయం నుంచే ప్రారంభిసామని వెల్లడించారు. వర్షాలు, వరదల వల్ల ఇల్లు పూర్తిగా కూలిపోయిన వారికి రూ. లక్ష చొప్పున, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు రూ. 50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు కేసీఆర్ తెలిపారు. భారీ వర్షాలు, వరదల వల్ల హైదరాబాద్ నగరంలోని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు ఎన్నో కష్టనష్టాలకు గురయ్యారని, వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. వరద నీటిలో మునిగిన ప్రాంతాల్లోని ఇళ్లల్లో నివసిస్తున్న వారు ఎంతో నష్ట పోయారని, ఇళ్లలోకి నీళ్లు రావడం వల్ల బియ్యం సహా ఇతర ఆహార పదార్థాలు తడిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దెబ్బతిన్న రహదారులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, మళ్లీ మామూలు జీవన పరిస్థితులు నెలకొనేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు.



# కెసిఆర్ మాటలు కోటలు దాటుతున్నాయి

### పనులు మాత్రం ప్రగతిభవన్ దాటడం లేదు
### తెలంగాణలో కేంద్ర బృందాలు పర్యటిస్తాయి: కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ మాటలు కోటలు దాటుతున్నాయి.. కానీ పనులు మాత్రం ప్రగతిభవన్ దాటడం లేదని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ ప్రజలు ఇంకా నీటిలోనే ఉన్నారు... ఇప్పుడు రాజకీయాలు మాట్లాడనని చెప్పారు. అయితే కెటిఆర్ మా÷-తరం రాజకీయాలే మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేటీఆర్ రాజకీయ విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ ధనిక రాష్ట్రమని కేసీఆర్ గతంలోనే చెప్పారని గుర్తుచేశారు. వరద నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం నివేదిక పంపిన తర్వాత కేంద్రం సాయం చేస్తుందని తెలిపారు. కేంద్ర బృందాలు కూడా తెలంగాణలో పర్యటించి నివేదిక ఇస్తాయని వెల్లడించారు. దేశంలో అనేక ప్రాంతాల్లో వరద నష్టాన్ని కేంద్రం అంచనా వేస్తోందన్నారు. టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ ఎదుగుతోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. వరుస అల్పపీడనాలు, ఉపరితల ఆవర్తనాల కారణంగా కురిసిన భారీ వర్షాలతో అతలాకుతలమైన తెలంగాణ వాసులను మరీ ముఖ్యంగా హైదరాబాద్ నగర ప్రజలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదుకుంటుందని కిషన్ రెడ్డి భరోసా ఇచ్చారు. విపత్తు నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం నివేదిక పంపిన తర్వాత, దానిని పరిశీలించి.. కేంద్ర బృందం రాష్ట్ర పర్యటనకు వస్తుందని ఆయన చెబుతున్నారు. అయితే ముందు స్టేట్ డిసాస్టర్ ఫండ్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఇంకా రాలేదని, వచ్చిన వెంటనే కేంద్రం తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. రాష్ట్ర మంత్రలు కేంద్రంపై తొందరపడి ఆరోపణలు చేయడం సరికాదని కిషన్ రెడ్డి హితవు పలికారు. విపత్తు సమయంలో రాజకీయ విమర్శలు చేయడం సరికాదని, మిగులు రాష్ట్రం, ధనిక రాష్ట్రం అని చెప్పే కేసిఆర్.. ముందు రాష్ట్ర ఖజానా నుంచి నిధులు ఖర్చు పెట్టాలని కిషన్ రెడ్డి సూచించారు.

# విపక్షాలు వరద రాజకీయాలు మానాలి
## -ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

హైదరాబాద్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో ఉనికిని కాపాడుకునేందుకు ప్రతిపక్ష పార్టీలు వరదలపై చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అన్నారు. వందేండ్లలో ఎన్నడూ లేనంత భారీగా వర్షాలు రావడంతో హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో వరద పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. సోమవారం జూబ్లిహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి మాట్లాడుతూ.. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రజలకు చేయూత ఇస్తోందన్నారు. మంత్రి కేటీఆర్‌తో సహా అన్ని స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు, అధికారులు రంగంలోకి దిగి ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉండగా ప్రతిపక్ష పార్టీలు తమ ఉనికిని చాటుకునేందుకు చిల్లర రాజకీయాలు చేస్తూ ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు రేషన్ సరఫరా చేయడంతో పాటు రాబోయే నాలుగు రోజుల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామన్నారు.

### చరిత్రలో నేటినిజం



కం|| వేషములో! జ్ఞానములో!
భాషణలో, శోచనలోన, భావచయములో
"శేషేంద్ర శర్మ"కు గల - వి
శేషమ్ముల దెలుప నాది శేషుని దరమే?!!

( అక్టోబర్ 20 గుంటూరు శేషేంద్ర శర్మ జయంతి..)

-రాధశ్రీ

సెల్: 9494481210



# మరిన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల పెంపు

హైదరాబాద్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో వానాకాలంలో పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం 6,408కి పెంచింది. ,690 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఇటీవలే ప్రకటించిన విషయం విదితమే. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను 5,690 నుంచి 6,408కి పెంచుతున్నట్లు పౌరసరఫరాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రతి ఒక్కరూ కొవిడ్-19 నిబంధనలు పాటించాలని, ఇబ్బందులు కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ ఆదేశించింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులకు త్వరగా డబ్బులు అందేటట్లు చూడాలని తెలిపింది. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన తగు సిబ్బందిని సర్దుబాటు చేసుకోవాలని అధికారులకు సూచించింది.

# తమిళనాడు ప్రభుత్వానికి సీఎం కేసీఆర్ కృతజ్ఞతలు

హైదరాబాద్, అక్టోబర్ 19 : తెలంగాణ ప్రభుత్వానికి బాసటగా నిలిచిన తమిళనాడు సర్కార్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రాష్ట్రానికి రూ. 10 కోట్లు ఆర్థిక సాయం ప్రకటించడమే కాకుండా, బ్లాంకెట్లు, చద్దర్లతో పాటు ఇతర సామాగ్రి కూడా పంపుతామని ప్రకటించినందుకు తమిళనాడు ప్రభుత్వానికి కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఎంతో ఉదారంగా ముందుకు వచ్చినందుకు సీఎం పళనిస్వామికి, తమిళనాడు ప్రజలకు సీఎం కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లో ముంపు బాధితులను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం స్పందించిన తీరును సీఎం పళనిస్వామి ప్రశంసించారు. తెలంగాణకు రూ. 10 కోట్లు ప్రకటిస్తూ సీఎం కేసీఆర్‌కు తమిళనాడు సీఎం లేఖ రాశారు.

# పురానాపూల్ వంతెనకు పగుళ్లు

### అప్రమత్తం అయిన అధికారులు

హైదరాబాద్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): మూసీ ఉగ్రరూపానికి పురానాపూల్‌లో నదిపై ఉన్న వంతెనకు పగుళ్లు వచ్చాయి. దీంతో పోలీస్ అధికారులు ముందు జాగ్రత్తగా వంతెన నుంచి రాకపోకలు నిలిపివేశారు. వారం రోజుల్లో రెండు సార్లు హైదరాబాద్‌లో వర్షం కురిసింది. రికార్డ్ స్థాయిలో కురిసిన వర్షానికి వరద మూసీని ముంచెత్తింది. వరద కారణంగా పూరానాపూల్ వంతెనకు పగుళ్ళు ఏర్పడ్డాయి. దీంతో పోలీసులు ముందు జాగ్రత్తగా వంతెనను మూసివేశారు. జియాగూడ, కార్వాన్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను పూరానాపూల్ నుంచి అఫ్జల్‌గంజ్ వైపు మళ్లిస్తున్నారు. కాగా, వంతెన పరిస్థితిని అంచనా వేసేందుకు ప్రత్యేక టెక్నికల్ టీంను రప్పించనున్నట్లు అధికారులు తెలిపారు.

# పలుప్రాంతాల్లో శిథిల భవనాల తొలగింపు

హైదరాబాద్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): వర్షాల నేపథ్యంలో గత ఏడు రోజుల్లో 59 శిథిల భవనాలు కూల్చివేసినట్టు జీహెచ్ఎంసీ కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్ తెలిపారు. వరదలు, వరుస వానల దృష్ట్యా.. పురాతన భవనాలు కూలే అవకాశం ఉందని, 33 శిథిల భవనాల్లో ఉన్న 140 మందిని ఖాళీ చేయించామన్నారు. మూసీ తీరంలో మంగళ్ హాట్‌లో నివసించే 35 మందిని పునరావాస కేంద్రాలకు తరలించామని చెప్పారు. ప్రమాదకరంగా మారిన భవనాలను సీల్ చేయడంతోపాటు చుట్టూ బారికేడింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ యేడాది ఇప్పటి వరకు 545 భవనాలు శిథిలావస్థలో ఉన్నట్టు గుర్తించామని, వాటిలో 187 కూల్చివేయగా.. 127 భవనాలకు మరమ్మతు చేయించామన్నారు. ఇంకా ఎక్కడైనా శిథిల భవనాల్లో ప్రజలు ఉంటే గుర్తించి ఖాళీ చేయించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలూ సహకరించాలని కమిషనర్ కోరారు.

# తెలంగాణకు తమిళనాడు ప్రభుత్వం రూ. 10 కోట్ల విరాళం

హైదరాబాద్, అక్టోబర్ 19: హైదరాబాద్ వరద బాధితుల కోసం తమిళనాడు ముఖ్యమంత్రి రూ. 10 కోట్లు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం పళనిస్వామికి మంత్రి కేటీఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణకు అన్ని విధాలా అండగా ఉంటామని సీఎం పళనిస్వామి స్పష్టం చేశారు. తక్షణ సాయం కింద రూ. 1,350 కోట్లు ఇవ్వాలని కేంద్రాన్ని సీఎం కేసీఆర్ కోరారు. ఇప్పటి వరకు కేంద్రం నుంచి స్పందన రాలేదు.. వస్తుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మీడియా కూడా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే సహాయక చర్యలు చేపడుతామన్నారు. ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీల్లోని ప్రజలను కచ్చితంగా ఆదుకుంటామన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 33 మంది మరణించారు. ఇప్పటి వరకు 29 మందికి రూ. 5 లక్షల చొప్పున సాయం అందించామని మంత్రి కేటీఆర్ తెలిపారు.

# వందేళ్ల తరవాత వచ్చిన అతిపెద్ద వర్షం

### బాధితులను ఆదుకోవడమే తక్షణ కర్తవ్యం
### అస్తులు పోయినా..ప్రజల ప్రాణాలే ముఖ్యం
### వరద ప్రాంతాల ప్రజలను పునరావాసాలకు తరలింపు
### విమర్శలతో అధికారుల స్థయిర్యాన్ని దెబ్బతీయవద్దు
### సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు తగవు
### మీడియా సమావేశంలో మంత్రి కెటిఆర్

హైదరాబాద్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కురిసిన వాన చరిత్రలో రెండో అతి పెద్ద వర్షం అని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ వెల్లడించారు. హైదరాబాద్ వరదల్ కారణంగా ప్రజల ప్రాణాలు కాపడడమే తమ ముందున్న తక్షణ కర్తవ్యమని అన్నారు. అందరినీ అదుకునే ప్రయత్నాల్లో ఉన్నామని చెప్పారు. మూసీకి వరదలు వచ్చిన 1908లో 43 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ ఏడాది ఇప్పటికే 120 సెం.మీ. వర్షపాతం నమోదైంది అని తెలిపారు. ఇలాంటి ఉత్పాతం వందేళ్లకు ఒకసారి వస్తుందన్నారు. చరిత్రలో ఈ ఏడాదే ఎక్కువ వర్షం నమోదయ్యే అవకాశం ఉందని మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ నాలుల, చెరువుల, కుటంల ఆక్రమణలు కారణంగానే వరద ఉధృతి తీవ్రంగా ఉందన్నారు. రాబోయే మూడు, నాలుగు రోజుల్లో హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, ఉన్నతాధికారులతో మంత్రి కేటీఆర్ సమీక్ష నిర్వహించారు. వరద సహాయక చర్యలను కేటీఆర్ సమీక్షించారు. సమీక్ష అనంతరం మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ వరద ప్రాంతాల ప్రజలకు పునరావాల కేంద్రాలకు తరలిస్తు న్నామని అన్నారు. భారీ వర్షాలు, వరదలపై ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉందని స్పష్టం చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్లే కాలనీలు జలమయం అయ్యాయని తెలిపారు. రెండు రోజులు తెరిపి ఇస్తే నీటిని తొలగించేందుకు వీలు ఉంటుందన్నారు. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా సహాయక చర్యలకు ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ పునరావాస కేంద్రాలకు వెళ్లాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అపార్ట్‌మెంట్లలో ఉన్నవాళ్లకు అతి విశ్వాసం వద్దని, పునరావాస కేంద్రానికి రావాలన్నారు. కట్టుబట్టలతో వస్తే చాలు.. అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సాధారణ వర్షపాతం కంటే అధికంగా వర్షాలు పడుతున్నాయి. క్యుములో నింబస్ మేఘాల వల్ల అధిక వర్షాలు పడుతున్నాయి. వేలాది మందిని పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. ప్రాణ నష్టాన్ని చాలా వరకు తగ్గించగలిగామని తెలిపారు. మరో మూడు రోజులు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. వర్షం పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని చెప్పారు. ఆ ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామన్నారు. వరద పరిస్థితిని సమీక్షించేందుకు 80 మంది ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చివేస్తామని చెప్పారు. నగరంలో 7 వేల రేషన్ కిట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఒక్కో కిట్‌లో నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. పునరావాస కార్యక్రమాలు ముమ్మరం చేశామన్నారు. ఆరోగ్య సమస్యల నియంత్రణకు చర్యలు చేపట్టామని చెప్పారు. విద్యుత్ పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకున్నామని తెలిపారు. 164 ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయాల్సి ఉందన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 80 కాలనీల్లో ప్రస్తుతం నీళ్లు ఉన్నాయి. ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీల్లోని ప్రజలను కచ్చితంగా ఆదుకుంటామని అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 33 మంది మరణించారు. ఇప్పటి వరకు 29 మందికి రూ. 5 లక్షల చొప్పున సాయం అందించామని తెలిపారు. గల్లంతు అయిన మరో ముగ్గురిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. వరద బాధితులు, మరణాలపై ప్రభుత్వం వద్ద పూర్తి సమాచారం ఉందన్నారు. నగరంలో చెరువులు, నాలాలు ఆక్రమణకు గురైన విషయం వాస్తవమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. చనిపోయిన వారి వివరాలు ఉన్నాయని అన్నారు. సోషల్ మీడియా విమర్శలపై మంత్రి మండిపడ్డారు. డల్లాస్‌లో కూడా వర్షం పడితే ఇలాగే ఉంటుందన్నారు. తమిళనాడు ప్రభుత్వ సాయంపై హర్షం ప్రకటిస్తూ..సిఎంకు కృతజ్ఞతలుతెలిపారు.

# నగరానికి మరోమారు వర్ష ప్రమాదం

### జిహెచ్ఎంసి అధికారులతో మంత్రి కెటిఆర్ అత్యవసర సమీక్ష
### ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన

హైదరాబాద్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): రాబోయే మూడు, నాలుగు రోజుల్లో హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ అప్రమత్తమయ్యారు. అధికారులను అప్రమత్తం చేశారు. వరద ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలుముమ్మరం చేశారు. ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో సోమవారం ఉదయం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, ఉన్నతాధి కారులతో మంత్రి కేటీఆర్ సమీక్ష నిర్వహించారు. వరద సహాయక చర్యలను కేటీఆర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాబోయే మూడు, నాలుగు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలతో పాటు శిథిలావస్థ భవనాల్లో ప్రజలను తక్షణమే ఖాళీ చేయించాలని సూచించారు. ముంపు ప్రజల ఆశ్రయం కోసం కమ్యూనిటీ, ఫంక్షన్ హాల్స్‌ను సిద్ధం చేయాలని చెప్పారు. నిరాశ్రయుల కోసం అన్నపూర్ణ భోజనం అందించాలన్నారు. ముంపు ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలి. మొబైల్ టాయిలెట్లు కూడా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలను పరిశీలించేందుకు తక్షణమే 100 మంది సీనియర్ అధికారులను ప్రత్యేక ఆఫీసర్లుగా నియమించాలని మున్సిపల్ శాఖను కేటీఆర్ ఆదేశించారు. 100 మంది ప్రత్యేక ఆఫీసర్లు.. రాబోయే 10 రోజులు సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ.. ఇతర శాఖలను సమన్వయం చేయాలని మంత్రి కేటీఆర్ సూచించారు. హైదరాబాద్‌తోపాటు తెలంగాణాలో పలు చోట్ల భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. హైదరాబాద్ సహా తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో భారీవర్షాలు కురవనున్న నేపథ్యంలో వాతావరణశాఖ సోమవారం ఆరంజ్ అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్ నగరంతోపాటు తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లోని లోతట్టుప్రాంతాల్లో వరదనీరు ముంచెత్తే ప్రమాదముందని అధికారులు హెచ్చరించారు. భారీవర్షం కురుస్తుందనే వాతావరణశాఖ హెచ్చరికల దృష్ట్యా ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావద్దని సూచించారు. హైదరాబాద్ నగరంతోపాటు తెలంగాణలోని కొన్ని ప్రాంతాలు, తమిళనాడులోని చెన్నై నగరం, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షాలు కురిసే అవకాశముందని, దీంతో ఆరంజ్ హెచ్చరిక జారీ చేశామని అధికారులు వివరించారు.

# చరిత్రలో ఇది రెండో అతిపెద్ద వర్షం : మంత్రి కేటీఆర్



హైదరాబాద్, అక్టోబర్ 19: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కురిసిన వాన చరిత్రలో రెండో అతి పెద్ద వర్షం అని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ వెల్లడించారు. మూసీకి వరదలు వచ్చిన 1908లో 43 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ ఏడాది ఇప్పటికే 120 సెం.మీ. వర్షపాతం నమోదైంది అని తెలిపారు. ఇలాంటి ఉత్పాతం వందేళ్లకు ఒకసారి వస్తుందన్నారు. చరిత్రలో ఈ ఏడాదే ఎక్కువ వర్షం నమోదయ్యే అవకాశం ఉందని మంత్రి కేటీఆర్ తెలిపారు.

రాబోయే మూడు, నాలుగు రోజుల్లో హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, ఉన్నతాధికారులతో మంత్రి కేటీఆర్ సమీక్ష నిర్వహించారు. వరద సహాయక చర్యలను కేటీఆర్ సమీక్షించారు.

సమీక్ష సమావేశం ముగిసిన అనంతరం మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. భారీ వర్షాలు, వరదలపై ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉందని స్పష్టం చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్లే కాలనీలు జలమయం అయ్యాయని తెలిపారు. రెండు రోజులు తెరిపి ఇస్తే నీటిని తొలగించేందుకు వీలు ఉంటుందన్నారు. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా సహాయక చర్యలకు ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ పునరావాస కేంద్రాలకు వెళ్లాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అపార్ట్‌మెంట్లలో ఉన్నవాళ్లకు అతి విశ్వాసం వద్దు.. పునరావాస కేంద్రానికి రావాలన్నారు. కట్టుబట్టలతో వస్తే చాలు.. అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

క్యుములో నింబస్ మేఘాల వల్లే అధిక వర్షాలు

సాధారణ వర్షపాతం కంటే అధికంగా వర్షాలు పడుతున్నాయి. క్యుములో నింబస్ మేఘాల వల్ల అధిక వర్షాలు పడుతున్నాయి. వేలాది మందిని పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. ప్రాణ నష్టాన్ని చాలా వరకు తగ్గించగలిగామని తెలిపారు. మరో మూడు రోజులు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. వర్షం పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని చెప్పారు. ఆ ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామన్నారు. వరద పరిస్థితిని సమీక్షించేందుకు 80 మంది ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చివేస్తామని చెప్పారు.

80 కాలనీల్లో వరద నీరు

37 వేల రేషన్ కిట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఒక్కో కిట్‌లో నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. పునరావాస కార్యక్రమాలు ముమ్మరం చేశామన్నారు. ఆరోగ్య సమస్యల నియంత్రణకు చర్యలు చేపట్టామని చెప్పారు. విద్యుత్ పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకున్నామని తెలిపారు. 164 ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయాల్సి ఉందన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 80 కాలనీల్లో ప్రస్తుతం నీళ్లు ఉన్నాయి. ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీల్లోని ప్రజలను కచ్చితంగా ఆదుకుంటామన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 33 మంది మరణించారు. ఇప్పటి వరకు 29 మందికి రూ. 5 లక్షల చొప్పున సాయం అందించామని తెలిపారు. గల్లంతు అయిన మరో ముగ్గురిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. వరద బాధితులు, మరణాలపై ప్రభుత్వం వద్ద పూర్తి సమాచారం ఉందన్నారు. నగరంలో చెరువులు, నాలాలు ఆక్రమణకు గురైన విషయం వాస్తవమేనని కేటీఆర్ స్పష్టం చేశారు.

# అన్నదాతలు..అన్నార్తులకు అండగా నిలవాలి !

నేటినిజం
మంగళవారం 20-10-2020

ఇటీవలి భారీ వర్షాలే, వరదలతో తెలుగు రాష్ట్రాల్లో వేలాది ఎకరాల్లో పంటలు మునగమే గాకుండా...అనేక గ్రామాలు నీటిలో మునిగాయి. హైదరాబాద్‌లో పలు కాలనీలు ఇంకా నీటిలోనే తేలియాడుతున్నాయి. అటు రైతులు, ఇటు ప్రజలు సర్వస్వం కోల్పోయారు. వీరిని యుద్దప్రాతిపదికన ఆదుకోవాల్సి ఉన్నా..నత్తనడకన సహాయ చర్యలు సాగుతున్నాయి. మొన్నటి వరకు కరోనా సమయంలోనూ అన్నం పెట్టిన రైతన్న ఇప్పుడు నిండా మునిగాడు. తడిసిన పంటలను కొనుగోలు చేయడంతో పాటు..నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. వారిని ఆదుకుని అక్కున చేర్చుకోకుంటే రానున్న రోజుల్లో మరింత కష్టంగా వ్యవసాయం సాగగలదు. వారు వ్యవసాయంపై విముఖత చూపకుండా వారిని ప్రోత్సహిం చాలి. అలాగే ఎపిలో అనేక లంక గ్రామాలు సహా ఉభయగోదావరి జిల్లాల్లో గ్రామాలు నీట మునిగాయి. నీటమునిగి కారణంగా సర్వస్వం కలో÷-పోయిన ప్రజలు కట్టుబట్టలతో మిగిలారు. కరోనా సమయంలో పోటీపడి సాయం అందించేందుకు ముందుకు వచ్చిన దాతలు ఇప్పుడు కూడా వీరిని ఆదుకోవాలి. ఇకపోతే హైదరాబాద్ సంగతి వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ప్రజలు ఇంకా వరదముప్పు నుంచి బయటపడలేదు. మరోమారు వర్షం పడడం వల్ల ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారు. వారు కూడా వరదల్లో సర్వస్వం కలో÷-పోయి కట్టుబట్టలతో సాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఇవ పులిమీద పుట్రలా అంటువ్యాధుల భయం పట్టుకుంది. ఒక్కో కాలనీని జల్లెడ పట్టినట్లుగా గాలించి ప్రజలను కాపాడుకోవాలి. కాలనీల్లో బురదను తొలగిస్తూనే..అంటువ్యాధుల నివారణ యుద్ద ప్రాతిపదికన సాగాలి. అలాగే సర్వస్వం కోల్పోయిన ప్రజలకు అన్ని విధాల అండగా నిలవాల్సి ఉంది. జనం కష్టాలు పట్టించుకోరు... నిపుణుల సూచనల్ని లెక్కచేయరు... కమిటీల నివేదికల్ని బుట్టదాఖలు చేస్తారు... ఇదీ మన పాలకుల తీరు..అన్న విమర్శల నుంచి బయటపడాలి. కష్టాల్లోనే పాలకుల తమ పనితనం చూపాలి. ప్రజలకు మేమున్నామన్న భరోసా ఇవ్వాలి. గట్టిగా వర్షం పడితే భాగ్యనగరం చిగురుటాకుల వణికిపోతోంది. లంకగ్రామాలు నీట ముగునుగుతన్నాయి. ఇప్పుడు కురుస్తున్న భారీ వర్షాలకు హైదరాబాద్‌లో ఇప్పటికే 30 మంది ప్రాణాలు కోల్పోడానికి కూడా పాలకుల నిర్లక్ష్యమే కారణం తప్ప మరొకరు కాదు. మహానగరంలో ముంపు నివారణకు కమిటీల మీద కమిటీలను వేసి, నివేదికలు ఇచ్చినా వాటిని అమలు చేయడంలో మీనమేషాలు లెక్కించారు.

నివేదికల ఆధారంగా నాలాల వ్యవస్థను సంస్కరించే పనిని ఏ ఒక్క ప్రభుత్వమూ చేపట్టిన పాపానికి పోలేదు. దీంతో ప్రతి సంవత్సరం రాజధాని నగరం జలవిలయంలో చిక్కుకుపోవడం పరిపాటిగావస్తోంది. కోటిమంది జనాభా ఉన్న రాజధానిలో నేటికీ నిజాం కాలంలో నిర్మించిన నాలాలే దిక్కుగా మారాయి. కొన్ని చోట్ల అవి కూడా అక్రమణల వల్ల చిక్కిపోయా యి. నిజాం హాయంలో వంద అడుగుల వెడల్పుతో ప్రధాన నాలాలు నిర్మించగా... ప్రస్తుతం చాలా చోట్ల ఆక్రమణల వల్ల పది,ఇరవై అడుగులకు తగ్గిపోయాయి. డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణకు గాని, విస్తరణకు గాని పదుల ఏళ్లుగా పాలకులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. 2000 సంవత్సరంలో వరదల తర్వాత అప్పటి ప్రభుత్వం కిర్లోస్కర్ కమిటీ వేసింది. నాలాల సంస్కరణలపై నివేదిక ఇచ్చే బాధ్యతను అప్పగించింది. హైదరాబాద్ 12 వందల 21 కిలోమీటర్ల పొడవున నాలాలు ఉంటే... అందులో 390 కిలో మీటర్ల పొడువున మేజర్ నాలాలున్నాయి. ఈ కమిటీ 2003లో నివేదికను ఇచ్చింది. నాలాల మీద 28 వేల అక్రమ నిర్మాణాలు ఉన్నాయని, వాటిని తొలగించి విస్తరణ పనులు చేపట్టడానికి పది వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేసింది. అయితే, అన్ని నిర్మాణాలను తొలగించడం సాధ్యం కాదని అప్పట్లోనే చేతులెత్తేశారు. ఆనాడే ఎంతోకొంత ప్రయత్నం చేసివుంటే ఇవాళ ఇంతటి విపత్తు సంభవించేది కాదు. హైదరాబాద్‌లో నాలాల అభివృద్ధి, వర్షపు నీరు, మురుగు నీటి యాజమాన్యంపై రెండేళ్ల క్రితం నిపుణులు సమగ్ర నివేదిక ఇచ్చారు. నాలాలను విస్తరించడంతో పాటు వరదనీరు నగరంలోకి రాకుండా ఉండేందుకు కొన్నిచోట్ల కృత్రిమ చెరువులను తవ్వాలని నిపుణులు సూచించారు. మరోవైపు... రెండేళ్ల క్రితమే ఇంజినీర్లతో తెలంగాణ ప్రభుత్వం కమిటీ వేసింది. వరద నీరు సజావుగా వెళ్లకుండా అడ్డుపడుతున్న ప్రాంతాల్లో తక్షణమే ఆక్రమణలను తొలగించాలని ఆ కమిటీ తేల్చి చెప్పింది. కొన్ని కీలక ప్రాంతాల్లో అక్రమణలను తొలగించ డానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. కానీ అంతలోనే దీనికి బ్రేక్ పడింది. 20 శాతం పనులు మొదలయ్యే సరికే కొంత మంది స్థానిక ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకున్నారు. దీంతో నానాల విస్తరణ పనులు అటెకె క్కాయి. దీంతో ఇప్పుడు హైదరాబాద్ భద్రతకు ప్రమాదం ఏర్పడింది. గ్రామాలు కావచ్చు..పట్టణాలు కావచ్చు ప్రణాళిక లేకుండా చేసిన పాపానికి ఇదంతా ప్రజలకు శాపంగా మారింది. పలు చోట్ల పంట కాలువలు, నీటి పారుదలశాఖ, డ్రెయిన్లు ఆక్రమణలకు గురవ్వడంతో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చేనీరు ముందుకెళ్లే అవకాశం లేక కాలనీలు, గ్రామాలు, పంట పొలాల్లోకి వచ్చి చేరాయి. అధిక వర్షాలు, వరదలతో తీవ్రంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణం కార్యాచరణప్రకటించాలి. ప్రకృతి విపత్తుల వల్ల రైతులు నష్టపోకుండా ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలి. భారీ వర్షాలకు వరి పంట నీట మునిగి నష్టం వాటిల్లిన రైతులకు ఎకరానికి రూ. 30 వేలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాల్సి ఉంది. ఇకపోతే రైతులు భారీ వర్షాలు వచ్చినప్పుడు పంటలను కోల్పోతున్నారు. వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉంది. నీట మునిగిన గ్రామాలు, పట్టణ ప్రజలతో పాటు రైతులను ఆదుకోవడానికి రంగంలోకి దిగాలి. యుద్ద ప్రాతిపదికన ముందు పునరావాస కార్యక్రమాలు చేపట్టాలి. ప్రధానంగా రైతులకు అండగా నిలవాలి. తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి. రోజుల తరబడి వరద ముంపునీటిలో చిక్కుకున్న బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి.

## గ్రామానికి సేవ చేయడం అభినందనీయం

### -ఫ్రీజర్ అందచేసిన వ్యక్తికి మంత్రి ఎర్రబెల్లి అభినందన

వరంగల్ రూరల్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): ప్రతి ఒక్కరు గ్రామానికి ఎంతో కొంత సేవ, సాయం చేయడాన్ని అలవాటు చేసుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జిల్లాలోని పర్వతగిరి గ్రామం మొత్తానికి ఉపయోగపడే విధంగా శవపేటిక (ఫ్రీజర్) ను అందజేసిన మార్కండేయను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సంపాదించడంలోనే కాదు, సేవ చేయడంలోనే జీవితానికి అసలైన పరమార్థం ఉంటుందన్నారు. నా గ్రామానికి నేను సైతం వైకుంఠ రథాన్ని ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే పాలకుర్తి నియోజకవర్గంలోని నాలుగు మండల కేంద్రాలు పాలకుర్తి, తొర్రూరు, రాయపర్తి, కొడకండ్ల మండలాలకు ముందుగా వైకుంఠ రథాలను ఇస్తానని మంత్రి తెలిపారు. ఆ వాహనాలు సిద్ధమవుతున్నాయి. త్వరలోనే ఆయా గ్రామాలకు వాటిని అప్పగిస్తానని వెల్లడించారు. తమ సొంత గ్రామాలకు గ్రామానికి చెందినవారుతో సహా దేశ, విదేశాల్లో ఉన్నవాళ్లంతా పేదలకు ఉపయోగపడేలా విరాళాలు అంజేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆనంద్ కుటుంబాన్ని ఆదుకుంటామన్న ఎమ్మెల్యే

### -కోటి పరిహారం చెల్లించాలన్న స్థానిక నేతలు

సంగారెడ్డి,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): ఆనంద్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలు సహాయ సహకారలు అందజేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆనంద్ కుటుంబానికి రూ. కోటి నష్ట పరిహారం ఇవ్వాలని కాంగ్రెస్, బిజెపి తదితర నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్రిడ్జి సరిగా లేకపోవడం కారణంగానే ఆనంద్ ప్రమాదానికి లోనయ్యారని వివరించారు. అమీన్‌పూర్ ఇసుకబావి వాగులో కొట్టుకుపోయిన కారు, ఆ కారును నడుపుతున్న ఆనంద్ మృతదేహం ఆదివారం లభించింది. బీరంగూడ సృజనలక్ష్మి కాలనీకి చెందిన ఆనంద్ అలియాస్ మల్లికార్జున్ ఈ నెల 13న తన ఇంటికి కారులో తిరిగి వస్తూ ఇసుకబావి బ్రిడ్జి వద్ద వరద ఉధృతికి కారుతో సహా కొట్టుకుపోయాడు. ఆ రాత్రి నుంచి అధికారుల గాలింపు చర్యలు ప్రారంభించారు. గజ ఈతగాళ్లు, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. డ్రోన్ సహాయంతో వెతికారు. అయినా ఏమాత్రం ఫలితం రాలేదు. వరద ఉధృతిలో కొట్టుకపోయిన తమ కుమారుడిని వెతికి పెట్టడంలో అధికారులు విఫలం చెందారని ఆనంద్ కుటుంబీకులు ప్రభుత్వంపై మండిపడ్డారు. కలెక్టర్, మంత్రులు జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కారుతో సహా నీటిలో కొట్టుకుపోవడానికి లోలెవల్ కాజ్‌వేనే కారణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, జిల్లా యంత్రాంగం ఎంతో శ్రమించి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. చివరికి తూర్పు గోదావరి జిల్లా కొత్తపాలెం, బలుసు తిప్పపాలెం ప్రాంతాలకు చెందిన గజ ఈతగాళ్లు ఇసుకబావి వాగులో దిగి కారును గుర్తించారు. కారును తెరిచి చూస్తే అందులోనే ఆనంద్ విగత జీవిగా శరీరం కుళ్లిపోయి కనిపించింది. కారులోని ఆ భౌతికకాయానికి వాగు పరిసరాల్లోనే అధికారులు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ఆనంద్‌కు భార్య, ఆరేళ్ల చిన్నారి ఉంది. వారితో పాటు కుటుంబ సభ్యులు, ఆనంద్ తండ్రి ఆదివారం శోకసంద్రంలో మునిగిపోయారు. గత కొన్ని రోజులుగా ఆనంద్ కోసం ఎదురుచూసిన ఆ కుటుంబీకులు ఆయన విగతజీవిగా ఉండటం చూసి విలపించారు. స్థానిక నేతలు వారిని ఓదార్చారు. చనిపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానిక నేతలుకోరారు.

## రెండోసారి అధ్యక్షుడిగా రమణ

### -పార్టీ అధినేతకు కృతజ్ఞతలు చెప్పిన నేత

హైదరాబాద్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): మరోసారి టీటీడీపీ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎల్.రమణను పార్టీ నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండోసారి అవకాశం ఇచ్చినందుకు పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణ వ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితులు వచ్చాయన్నారు. తడిసిన ధాన్యం, పత్తిని ప్రభుత్వం కొనుగోలు చెయ్యాలి.. ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. నష్టపోయిన వాళ్లకు ఎకరాకు 25 వేల సాయం చెయ్యాలన్నారు. హైదరాబాద్ రహదారులు చెరువులను తలపిస్తున్నాయన్నారు. ప్రభుత్వం ప్రజలను పట్టించుకోక పోతే, ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని రమణ హెచ్చరించారు.

## నాయిని నర్సింహారెడ్డికి మంత్రి కేటీఆర్ పరామర్శ

హైదరాబాద్ , అక్టోబర్ 19: హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి నాయిని నర్సింహా రెడ్డిని పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. నాయిని నర్సింహా రెడ్డి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి కేటీఆర్ తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

గత నెల 28న కరోనా బారినపడిన నాయిని.. బంజారాహిల్స్‌లోని ఓ దవాఖానలో 16 రోజులపాటు చికిత్స పొందారు. ఇటీవల నిర్వహించిన కరోనా పరీక్షల్లో నెగెటివ్ వచ్చింది. ఒక్కసారిగా ఊపిరి తీసుకోవడం కష్టంగా మారడంతో పరీక్షించిన వైద్యులు ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ సోకినట్టు గుర్తించారు. ఆక్సిజన్ పడిపోవడంతో ఈ నెల 13న దవాఖానకు తరలించారు. అప్పటినుంచి ఆయనకు వైద్యులు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు.



## ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

వరంగల్ రూరల్, అక్టోబర్ 19 : ప్రతి ఒక్కరు గ్రామానికి ఎంతో కొంత సేవ, సాయం చేయడాన్ని అలవాటు చేసుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

జిల్లాలోని పర్వతగిరి గ్రామం మొత్తానికి ఉపయోగపడే విధంగా శవపేటిక (ఫ్రీజర్) ను అందజేసిన మార్కండేయను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సంపాదించడంలోనే కాదు, సేవ చేయడంలోనే జీవితానికి అసలైన పరమార్థం ఉంటుందన్నారు. నా గ్రామానికి నేను సైతం వైకుంఠ రథాన్ని ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.

అలాగే పాలకుర్తి నియోజకవర్గంలోని నాలుగు మండల కేంద్రాలు పాలకుర్తి, తొర్రూరు, రాయపర్తి, కొడకండ్ల మండలాలకు ముందుగా వైకుంఠ రథాలను ఇస్తానని మంత్రి తెలిపారు. ఆ వాహనాలు సిద్ధమవుతున్నాయి. త్వరలోనే ఆయా



గ్రామాలకు వాటిని అప్పగిస్తానని వెల్లడించారు. తమ సొంత గ్రామాలకు గ్రామానికి చెందినవారుతో సహా దేశ, విదేశాల్లో ఉన్నవాళ్లంతా పేదలకు ఉపయోగపడేలా విరాళాలు అంజేయాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రేటర్ ఎన్నికలపై వరదల ప్రభావం

### ఎన్నికల నిర్వహణకు అనువుగా లేని పరిస్థితి
### జనాలను ఓట్లడిగే పరిస్థితి లేదన్న భావనలో టిఆర్ఎస్ నేతలు

హైదరాబాద్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): భారీ వర్షాలు, వరదల ముప్పు ఇంకా తొలగిపోలేదు. సమాయక కార్యక్రమాలు ఇప్పుడిప్పుడే కొనసాగుతున్నాయి. వందలాది కాలనీల్లో ప్రజలు ఇంకా బురదలోనే మగ్గుతున్నారు. సమాయక చర్యలు వడివడిగా సాగడం లేదు. ఇళ్లకు వెళ్లిన వారికి దిక్కుతోచడం లేదు. కట్టుబట్టలతో మాత్రమే ఉన్నారు. సర్వం వరదల్లో కొట్టుకు పోయింది. ఈ దశలో తమను ఎవరు ఆదుకుంటారా అన్నది చూస్తున్నారు. ఈ దశలో ఇప్పుడే గ్రేటర్ ఎన్ఇనకలు జరపడం సమయోచితం కాదన్న భావన టిఆర్ఎస్ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. గ్రేటర్ ఎన్నికలు ముందస్తుగానే నవంబర్, డిసెంబర్‌లలో నిర్వహించనున్నట్లు వార్తలు వచ్చాయి. ఎన్నికల కమిషనర్ పార్థసారథి కూడా ఇదే విసయాన్ని ప్రకటించి సన్నద్దంగా ఉన్నామని ప్రకటించారు. అయితే వరదల సహాయక చర్యలు కొనసాగుతున్న వేళ ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాగ్రహం ఉంటుందని భావిస్తున్నారు. మొత్తంగా ఎన్నికలపై వరదల ప్రభావం పడిందనే చెప్పాలి. 3 నెలలు ముందుగానే ఎన్నికలకు వెళ్లాలని అనుకున్న టీఆర్ఎస్.. పునరాలో చన చేస్తోందన్న వార్తలు వస్తున్నాయి. మారిన పరిస్థితుల్లో ఇప్పుడు షెడ్యూల్ ప్రకారమే గ్రేటర్ ఎన్నికలకు పోవడం మంచిదన్న భావన వస్తుంది. ఈ మేరకు పి బ్రవరిలోనే షెడ్యూల్ మేరకు ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. అధికార పార్టీలో.. రాజకీయ వర్గాల్లో ప్రస్తుతం ఇదే జరుగు తున్నది. ప్రస్తుత కౌన్సిల్ పదవీకాలం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ముగుస్తుంది. ట్టం ప్రకారం పదవీకాలం ముగిసే సమయానికి 3 నెలల ముందుగానే ఎన్నికలు జరుపుకొనే వెసులుబాటు ఉంది. ఆ మేరకు నవంబర్, డిసెంబర్‌లో ఎన్నికల కు వెళ్లాలని అనుకు న్నారు. అయితే ఇప్పుడా ఆలోచనను మార్చు కోవాలని చూస్తున్నారు. అకాల వర్షాలు, వరదలతో క్షేత్రస్థాయిలో పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నట్టు అధికార పార్టీ నేతలు అనుమానిస్తు న్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పర్యట ిస్తుంటే జనాల నుంచి ఆగ్రహం వ్యక్తమవు తోంది. మంచిరెడ్డి కిషన్ రెడ్డి, భేతి సుభాష్ రెడ్డి సహా అనేకులను ప్రజలు నిలదీసారు. హయ త్‌నగర్‌లో కార్పోరేటం ను కడిగి పారేశారు. పలుచోట్ల ప్రజలు సాయం అందక నిరస నలకు దిగుతున్నారు. వీటికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడి యాలో వైరల్ అవుతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజలు చాలా కోప ంగా ఉన్నారు. సహాయ చర్యల విషయంలో వివిధ ప్రభుత్వ శాఖలు విఫలమయ్యాయని మండి పడు తున్నారు. హైదరాబాద్ నలుమూలలా ఇదే పరిస్థితి ఉండటంతో అధికార పార్టీ మనసు మార్చుకుందనే చర్చ జరుగుతోంది. గతంలో అనుకున్నట్టు ముందస్తు గ్రేటర్ ఎన్నికలకు వెళ్లపోవచ్చునని భావిస్తున్నారు. సిట్టింగ్ కార్పొరేటర్ల పనితీరుతోపాటు ఆయా డివి జన్లలో ఉన్న రాజకీయ పరిస్థితులను, పరి ష్కరించాల్సిన సమస్యలను, కొత్తగా ఇవ్వా ల్సిన హామీలపై సమాచారం కోసం 18 మంది ఇంఛార్జ్‌లను నియమించింది అధి కార పార్టీ. క్షేత్రస్థాయి పరిస్థితులపై ఓ నివేదిక కూడా అందింది. మరో రెండు సర్వేలకు సిద్ధమవుతోంది. వరదల తర్వాత గ్రేటర్‌లో ముందస్తు ఎన్నికలకు వెళ్లడంపై టీఆర్ఎస్ పునరాలో చన చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. నగరంలో సాధారణ పరిస్థి తులు నెలకొన్న తర్వాతే ఎన్నికలుజ రుగు తాయన్న ప్రచారం మొదలైంది. వరదల నుంచి జనం తేరుకున్నాక మరోసారి గ్రేటర్‌లో రాజకీయ పరిస్థితులపై అంతర్గత సర్వేలకు వెళ్లే ఛాన్స్ ఉందని చెబుతున్నారు.

## త్వరలో మహబూబ్‌నగర్ - కాచిగూడ రైల్వే డబుల్ లేన్ పనులు పూర్తి

మహబూబ్‌నగర్, అక్టోబర్ 19: కాంగ్రెస్ హయాంలో మహబూబ్‌నగర్‌లోని అప్పన్నపల్లి వద్ద చేపట్టిన ఆర్వోబీ నిర్మాణం 12 ఏండ్లు గడిచినా పూర్తి చేయలేకపో యారని.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి కేటీఆర్ సహకారం తో కేవలం 2 నెలల్లో పూర్తి చేశామని ఎక్సైజ్ శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రూ.71 కోట్లతో అప్పన్నపల్లి వద్ద చేపట్టిన రెండో ఆర్వోబీ పనులకు మంత్రి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2014కు ముందు ఆర్వోబీ లేక నిరంతరం రైల్వే గేటు పడుతున్నందున జాతీయ రహదారిపై ప్రయాణించే వేలాది మంది తీవ్రంగా ఇబ్బందులు పడేవారని గుర్తుచేశారు.

రైల్వే గేటు పడటం వల్ల అంబులెన్సుల్లో సకాలంలో హైదరాబాద్ దవాఖానలకు వెళ్లే పరిస్థితి లేక అత్యవసర వైద్యం అవసరమైన వారు ప్రాణాలు కోల్పోయిన రోజులు ఉన్నాయన్నారు. తాము అధికారం లోకి వచ్చిన 2 నెలల్లో ఆర్వోబీ పనులు పూర్తి చేయించినట్లు తెలిపారు. ప్రస్తుతం ట్రాఫిక్ భారీగా పెరిగిన తరుణంలో హైవేపై రెండో ఆర్వోబీ నిర్మిస్తున్నట్లు మంత్రి వివరించారు. ఆర్వోబీ నిర్మాణం వల్ల ఇండ్లు, భూములు కోల్పోతున్న నిర్వాసితులకు వెంటనే పరిహారం అందజేస్తామని అన్నారు. పరిహారం కోసం రూ. 39 కోట్లు కేటాయించామన్నారు.



కాంగ్రెస్ హయాంలో మొదటి ఆర్వోబీ నిర్మాణం సందర్భంగా నిర్వాసితులకు దక్కాల్సిన పరిహారాన్ని కొందరు అక్రమార్కులు కాజేశారని.. దీనిపై విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయడమే కాకుండా తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం అందించే పరిహారంలో ఎవరికైనా అన్యాయం జరిగితే నేరుగా తననే సంప్రదించాలని మంత్రి స్థానికులకు భరోసానిచ్చారు. 10 ఏళ్ల క్రితం ఉన్న మహబూబ్ నగర్ అభివృద్ధిని... ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని పోల్చిచూడాలని కోరారు. త్వరలో మహబూబ్ నగర్ -కాచిగూడ మధ్య రైల్వే డబుల్ లేన్ పనులు పూర్తయి రైళ్ల రాకపోకలు పెరుగుతాయన్నారు. మరోవైపు విమానాశ్ర యం కూడా అందుబాటులోకి వస్తుందన న్నారు. దసరా రోజున రూ. 4 కోట్లతో సమీకృత మార్కెట్ నిర్మాణానికి భూమిపూజ చేయనున్నట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో సంగీత నాటక రంగ అకాడమీ చైర్మన్ బాద్మి శివకుమార్, జిల్లా కలెక్టర్ వెంకట్రావు, మున్సిపల్ చైర్మన్ కొరమోని నర్సింహులు, డీసీసీబీ వైస్ చైర్మన్ కొరమోని వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, కమిషనర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యూపీ, పంజాబ్‌లో తెరుచుకున్న స్కూళ్లు



హైదరాబాద్, అక్టోబర్ 19: ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల్లో స్కూళ్లు తెరుచుకున్నాయి. యూపీలో ఏడు నెలల తర్వాత పాఠశాలలను తెరిచారు. 9 నుంచి 12వ తరగతి విద్యార్థులకు స్కూళ్లు షురూ అయ్యాయి. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ విద్యార్థులు స్కూళ్లకు వెళ్తున్నారు. కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో మార్చిలో స్కూళ్లను మూసివేసిన విషయం తెలిసిందే. యూపీలోని లక్నోతో పాటు ఇతర ప్రధాన పట్టణాల్లో స్కూళ్లను ఓపెన్ చేశారు. కొన్ని చోట్ల స్కూళ్లకు హాజరైన విద్యార్థులకు ఫిజికల్‌గా, ఇంటి వద్దే ఉన్న విద్యార్థులకు ఆన్‌లైన్‌లో పాఠాలు నేర్పుతున్నారు. విద్యార్థులు స్కూళ్లకు హాజరుకావడం పట్ల టీచర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పంజాబ్‌లో కూడా ఇవాళే స్కూళ్లు రీఓపెన్ అయ్యాయి. కోవిడ్ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో కూడా బడులను మూసివేశారు. 9 నుంచి 12 తరగతి విద్యార్థులకు కేవలం డౌట్ క్లారిఫికేషన్ క్లాసులను తీసుకుంటున్నారు. స్కూళ్లలో ఆన్‌లైన్ క్లాసు కూడా కంటిన్యూ కానున్నాయి. స్కూళ్లకు వస్తున్న విద్యార్థులకు ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించారు. 9, 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 12 నుంచి 3 వరకు 11, 12వ తరగతులకు క్లాసులు తీసుకోనున్నారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ స్కూళ్లను నిర్వహిస్తున్నారు.

## పత్తి కొనుగోళ్లపై చర్చ.. ధరలు నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 19: రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లపై అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ సీజన్ దృష్ట్యా పత్తి కొనుగోలు కేంద్రాలు, నాణ్యత ప్రమాణాలతో పాటు రైతులకు నగదు చెల్లింపులు, మౌలిక సౌకర్యాల కల్పనపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. పత్తి కొనుగోళ్లకు సంబంధించి జిల్లాకు ఒక కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల ఫిర్యాదులు, సూచనలు, సలహాలు స్వీకరించాలన్నారు. మిల్లర్లు వెంటనే సీసీఐతో ఒప్పందం చేసుకోవాలని మంత్రి ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద పత్తి తడిచే పరిస్థితి ఉండకూడదన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సీసీఐ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. 300 జిన్నింగ్ మిల్లులు, 9 మార్కెట్ యార్డుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి నిరంజన్ రెడ్డి ప్రకటించారు.

నిర్ణయించిన పత్తి ధరలు ఇవే..
8 శాతం తేమ ఉన్న పత్తి క్వింటాల్ ధర రూ. 5,825
9 శాతం తేమ ఉన్న పత్తి క్వింటాల్ ధర రూ. 5,766
10 శాతం తేమ ఉన్న పత్తి క్వింటాల్ ధర రూ. 5,708
11 శాతం తేమ ఉన్న పత్తి క్వింటాల్ ధర రూ. 5,650
12 శాతం తేమ ఉన్న పత్తి క్వింటాల్ ధర రూ. 5,582

## బతుకమ్మ చీరెలు పంపిణీ చేసిన మంత్రి జగదీష్ రెడ్డి



సూర్యాపేట, అక్టోబర్ 19: తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ పండుగ సంబురంగా జరుపుకోవాలనే ప్రభుత్వం చీరెలు పంపిణీ చేస్తున్నది. అదే సమయంలో చేనేత కార్మికులకు చేతి నిండా పని కల్పించిందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పెన్‌పహాడ్, చివ్వెంల, బాలెంలతో పాటు సూర్యాపేట పురపాలక సంఘం పరిధిలో బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక ప్రజల మనోభావాలను ప్రతిబింబిస్తాయన్నారు. చీరెల పంపిణీ ద్వారా ఆడపడుచులు సంబురంగా పండుగ జరుపుకోవడమే కాకుండా చేనేత కార్మికులను ఆర్థికంగా పరిపుష్టం చెయ్యాలన్నదే కేసీఆర్ తపన అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్పీ వైస్ చైర్మన్ వెంకట్ నారాయణ్ గౌడ్, జడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో బిజెపి ఆందోళన

హైదరాబాద్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): నగరంలో కురుస్తున్న వర్షాలకు ప్రాంతాలన్నీ జల దిగ్బంధంలో ఉండిపోయాయి. దీంతో ప్రతిపక్షాలన్నీ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తాజాగా శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ నాయకులు జీహెచ్ఎంసీ ఆఫీసును ముట్టడించారు. వరద బాధితులను ఆదుకో వాలని డిమాండ్ చేస్తున్నారు. చెరువులు, నాలాల కబ్జాకు కారణమైన..అధికారుల్ని సస్పెండ్ చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు తగు రక్షణ కల్పించాలని బీజేపీ నేతలు ప్రభుత్వాన్ని కోరారు.

# రమణకే మళ్లీ టిడిపి తెలంగాణ పగ్గాలు

### హరికృష్ణ తనయ సుహాసినికి పార్టీ ఉపాధ్యక్ష బాధ్యతలు
### పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా మెచ్చా..
### జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొత్తకోట దయాకర్ రెడ్డి
### పార్టీ కమిటీలను ప్రకటించిన చంద్రబాబు నాయుడు

హైదరాబాద్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా తిరిగి రమణనే కొనసాగించాలని నిర్ణయించారు. ఆయనను తొలగించాలన్న డిమాండ్‌ను పక్కన పెట్టారు. ఈ మేరకు కమిటీలను పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సోమవారం ప్రకటించారు. తెలంగాణ టీడీపీ అధ్యక్షుడిగా ప్రస్తుత అధ్యక్షుడు ఎల్. రమణను కొనసాగిస్తూ చంద్రబాబు తుది నిర్ణయం తీసుకున్నారు. ఇటీవలే రమణను తొలగించి, మరొకరిని అవకాశం ఇవ్వాలంటూ పలువురు టీడీపీ నేతలు బహిరంగంగానే చంద్రబాబును డిమాండ్ చేశారు. దీంతో టీటీడీపీలో కాస్త అలజడి రేగింది. కానీ... ఎల్. రమణ బలమైన బీసీ నేత కావడం.... తెలంగాణలో పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో పగ్గాలను మోయడానికి ధైర్యం చేసి... రమణ ముందుకు వచ్చిన నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు... ఆయనవైపే మొగ్గు చూపారు. ఇక పార్టీ ఉపాధ్యక్షురాలిగా నందమూరి సుహాసినిని అధిష్టానం ప్రకటించింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె తెలుగుదేశం నుంచి కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి బరిలోకి దిగారు. ఆమె సేవలను పార్టీ సేవలకు ఉపయోగించుకోవాలని చంద్రబాబు నిర్ణయించారు. ఆమె దివంగత హరికృష్ణ కూతురుగా గత ఎన్నికల్లో పోటీకి దిగారు. ఇకపోతే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొత్తకోట దయాకర్ రెడ్డికి అవకాశం దక్కింది. పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా అశ్వారావు పేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావుకుఅవకాశం ఇచ్చారు. ఆయనను పార్టీ మారాల్సిందిగా టిఆర్ఎస్ ఒత్తిడి తెచ్చినట్లు ప్రచారం సాగింది. ఇక పార్టీ అత్యున్నత మండలి అయిన పొలిట్ బ్యూరోలో తెలంగాణ నుంచి సీనియర్ నేతలైన రావుల చంద్రశేఖర రెడ్డి, అరవింద్ కుమార్ గౌడ్, ఎల్. రమణకు అవకాశం కల్పించారు. జాతీయ అధికార ప్రతినిధులుగా తిరునగరి శరత్ జోత్స్న, నన్నూరి నర్సిరెడ్డిలకు అవకాశం దక్కింది.

# ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు

### గాయత్రీదేవిగా దర్శనమించిన కనకదుర్గమ్మ
### గజలక్ష్మి అవతారంలో భద్రాద్రి సీతామహాలక్ష్మి

విజయవాడ,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మూడో రోజున అమ్మవారు గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అమ్మవారి దర్శనానికి అనుమతి ఇస్తున్నారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగానే తరలి వస్తున్నారు. ముందస్తుగా టిక్కటెట్ఉ బుక్ చేసుకున్న వారికే అనుమతి ఇస్తున్నారు. ఇకపోతే శ్రీశైలం శ్రీ భ్రమరాబ మల్లికార్జునస్వామి దేవాలయంలో దసరా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు భ్రమరాంబా మల్లికార్జునస్వామివార్లకు రావణవాహన సేవ నిర్వహించారు. చంద్రఘంట అలంకార రూపంలో భ్రమరాంబాదేవి భక్తులకు దర్శనమిస్తున్నారు. శ్రీశైలానికి కూడా భక్తులు భారీగానే వస్తున్నారు. అయితే కరోనా నిబంధనల మేరకు దర్శనానికి అనుమతి ఇస్తున్నారు.

భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో 'దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారుగజలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు. 'లక్ష్మీః దివ్యైః గజేంద్రైః మణిగణఖచితైః స్నాపితా హేమకుంభైః' అని కీర్తిస్తారు పూర్వాచార్యులు. గజలక్ష్మిని ఆరాధించే దేవేంద్రుడు త్రైలోక్యాధిపత్యాన్ని సాధించినట్లు పురాణంలో ఉంది. 'గజలక్ష్మి' అమ్మవారిని దర్శించుకొని తరించాలని వేదపండితులు కోరారు. శ్రీ లక్ష్మీతాయారు అమ్మవారి ఆలయంలో మూలవరులకు పంచామృతాలతో అభిషేకం జరిపారు. వేద పండితులు శ్రీ రామాయణ పారాయణోత్సవము, అయోధ్యకాండ పారాయణ హవనం చేశారు. మధ్యాహ్నం అమ్మవారికి సామూహిక కుంకుమార్చనను జరిపారు. లక్ష్మీతాయారు అమ్మవారి ఆలయంలో అమ్మవారికి జరిగిన సామూహిక కుంకుమార్చనలో మహిళలు పాల్గొన్నారు.

# త్రిమూర్త్యాంశగా గాయత్రీ దేవి
# -ఇంద్రకీలాద్రిలో నవరాత్రి సందడి

విజయవాడ,అక్టోబర్19(ఆర్ఎన్ఎ):దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు నిజ ఆశ్వయు శుద్ధ విదియ, సోమవారం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. సకల మంత్రాలకీ మూలమైన శక్తిగా వేదమాతగా ప్రసిద్ది పొంది ముక్తా, విద్రుమా హేమనీల దవలవర్ణాలతో ప్రకాశించు పంచకుముఖాలతో దర్శమిచ్చే సంధ్యావందన దేవత గాయత్రీదేవి. ఈ తల్లి శిరస్సుయందు బ్రహ్మ, హృదయమందు విష్ణువు, శిఖయందు రుద్రుడు నివశిస్తుండగా త్రిమూర్త్యాంశగా గాయత్రీ దేవి వెలుగొందుచున్నది. సమస్త దేవతా మంత్రాలకు గాయత్రి మంత్రంతో అనుబంధం ఉంది. గాయత్రీ మంత్రంతో సంప్రోక్షణ చేసిన తరువాతే నివేదిన చేయబడతాయి.

ఆరోగ్యం లభిస్తుంది. గాయత్రీ మాతను వేదమాతగాకొలుస్తూ, గాయత్రీమాతను దర్శించడం వలన సకల మంత్రసిద్ధి ఫలాన్ని పొందుతారు. దసరా అనే పేరు 'దశహరా'కు ప్రతిరూపమని కొందరంటారు. అంటే పాపనాశని అని అర్థం. అమ్మవారి అలంకారమునకు రంగులు వేర్వేరుగా ఉంటాయి. దసరా పండుగ అనగానే దేశం నలుమూలలా చిన్న, పెద్ద అందిరిలోనూ భక్తి ప్రపత్తులతో పాటు ఉత్సహం, ఉల్లాసాలు తొణికిసలాడుతాయి. నవరాత్రులలో దేవికి విశేషపూజలు చేయటంతోపాటు బొమ్మల కొలువులు, అలంకారాలు, పేరంటాల వంటి వేడుకలను జరుపుకుంటుంటారు.

### దుర్గమ్మకు కనకపుష్యరాగ హారం బహుకరణ

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కనకదుర్గమ్మ అమ్మవారు శ్రీగాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. కోవిడ్ నిబంధనలను పాటిస్తూ అమ్మ దర్శనంకై భక్తులు తరలివచ్చారు. కాగా అమెరికాలోని అట్లాంటాలో స్థిరపడిన విజయవాడకు చెందిన తాతినేని శ్రీనివాస్ లీలా దంపతులు సోమవారం 40 లక్షల రూపాయల విలువ కలిగిన కనకపుష్య హారాన్ని దుర్గమ్మకు బహూకరించారు. ఇది తమ పూర్వజన్మ సుకృతం, అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.ఏడువారాల నగల విశిష్టతను ఆలయ అర్చకులు శాండల్య వివరిస్తూ వారంలో ఏడు రోజులు ప్రతిరోజు ఆయా గ్రహాల అధిపతుల ఆధారంగా గత ఆరు నెలల నుండి ఏడువారాల నగలను అమ్మవారికి అలంకరించడం జరుగుతుందన్నారు. ఆలయ ఈవో యం.వి.సురేష్ బాబు మాట్లాడుతూ ఏడువారాల నగలు చేయించేందుకు ముందుకు వచ్చే దాతలు తమను ముందుగా సంప్రదిస్తే వివరాలు తెలుపుతామన్నారు.

# వెన్నెముక అంటూ వెన్నుపోటు పొడిచారు
## -కార్పోరేషన్లతో బిసిలకు ఒరిగేదేమీ లేదు:
## తమ్మిశెట్టి చక్రవర్తి

విజయవాడ,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): 56 కార్పొరేషన్ల చైర్మన్ల , డైరెక్టర్లు ప్రకటించి బిసిలకు ఏదో మేలు చేశామని మభ్యపెడటం తప్ప బి.సిలకి వరిగేది ఏమిలేదని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రుజువు చేసిందని ఆంధ్రప్రదేశ్ బాక్వార్డ్ క్లాస్ ఫెడరేషన్ చైర్మన్/రాష్ట్ర అధ్యక్షుడు తమ్మిశెట్టి చక్రవర్తి పేర్కొన్నారు. విజయవాడ ఫెడరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చక్రవర్తి మాట్లాడుతూ బి.సి.ల కార్పొరేషన్‌లకి బి.సి.లే ఛైర్మన్లు , డైరెక్టర్లు అవుతారని మావి మాకు ఇచ్చి ఏదో బి.సి.లకి పెద్దపీట వేశామని మభ్యపెడుతున్నారని, బి.సి.ల నిధులు ఇతర పథకాలకి మళ్లించడం బి.సి.ల ఎదుగుదలకు వెన్నుపోటు కాదా అని జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బి.సి.ల జనగణన చేసి చట్టసభల్లో బి.సి.లకి రిజర్వేషన్లు కల్పించాలని కోరితే స్పందన లేదని గుర్తుచేశారు. ప్రాతినిధ్యం లేని కులాలకి చట్టసభల్లో ప్రాతినిధ్యం ఇస్తామన్న మాట ఏమైందని ఇది బిసి హక్కులకు, ప్రయోజనాలకు వెన్నుపోటు కాదా అని ప్రశ్నించారు. కులాల వారి జాబితా అంతా తప్పులుగా ప్రకటించారని జగన్ కి మొరపెట్టుకున్నా కనికరం లేదని వాపోయారు. బి.సి.ల పోస్టులు బి.సి.లకి ఇవ్వడం కాదు మిగిలిన అన్ని నామినేటెడ్ పోస్టుల్లో, క్రియాశీలక పదవుల్లో బి.సి.ల వాటా ఎందుకు ఇవ్వడం లేదని, బి.సి. మంత్రుల పై తమ పార్టీ అగ్ర కుల నాయకుల దాడిపై కూడా ఎందుకు నోరువిప్పటంలేదని జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి బి.సి.లని మభ్యపెడటం మాని క్రియాశీలక పదవుల్లో దామాషా ప్రకారం బి.సి.ల వాటా ఇచ్చి బి.సి.ల రుణం తీర్చుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే బి.సి.లు తమ సత్తా ఏమిటో త్వరలో చూపిస్తారని హెచ్చరించారు.

# పాలమూరు పేదరికానికి కాంగ్రెస్సే కారణం

మహబూబ్‌నగర్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు కాంగ్రెస్ నేతలకు లేదని

కాంగ్రెస్ నేతలపై మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. 'పాలమూరు దరిద్రానికి కారణం కాంగ్రెస్ కాదా? పాలమూరు ప్రజలు తాగునీటికి కూడా కటకటలాడటానికి కాంగ్రెస్ కారణం కాదా? పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుంటే.. జీర్ణించుకోలేక విమర్శలకు దిగుతున్నారు. ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తే వారే అప్రతిష్టపాలవుతారు. ఎల్లూరు పంపుల మునక సాంకేతిక లోపమే అయ్యుండొచ్చు. బీహెచ్ఈఎల్ పంపులు బిగించాము. ఒకప్పుడు ఈ ప్రాంతాలను చూపించి అప్పులు తెచ్చుకున్న ముఖ్యమంత్రులు ఈ ప్రాంతానికి ఏమీ ఒరగబెట్టారు. దేశంలోనే అత్యధిక వరి దిగుబడి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణను సీఎం కేసీఆర్ మార్చారని మంత్రి తెలిపారు. ఎంజీకేఎల్ఐ పంపుల విషయంలో తమను విమర్శించే హక్కు కాంగ్రెస్ నేతలకు లేదని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. సాంకేతిక లోపంతో ఏర్పడిన సమస్యను పట్టుకుని గోరంతలు కొండంతలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. రూ. 71 కోట్లతో అప్పున్నపల్లి వద్ద జాతీయ రహదారిపై నిర్మించనున్న రెండో ఆర్వోబీ పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు



మహబూబ్‌నగర్‌లో కల్వకుర్తి ప్రాజెక్టుపై మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస గౌడ్

తూ..పాలమూరు నుంచి 14 లక్షల మంది వలసలు వెళ్లేందుకు, 14 రోజులకోసారి తాగునీరు సరఫరా అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీయే కారణమని మంత్రి నిప్పులు చెరిగారు. మహబూబ్‌నగర్‌కు మంజూరైన బైపాస్ రోడ్డును సైతం ఇతర ప్రాంతాలకు తరలించుకుపోయిన ఘనులు కాంగ్రెస్ నేతలని ఆరోపించారు. సమైక్య రాష్ట్రంలో ఉమ్మడి పాలమూరులో ఒక్క ప్రాజెక్టులోనైనా గట్టిగా 10 టీఎంసీల నీటిని నిల్వచేసుకునే రిజర్వాయర్లు నిర్మించలేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద 70 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్లు నిర్మిస్తున్నామన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. ఎంజీకేఎల్ఐ పంప్ హౌజ్‌లో ఏర్పడిన సమస్యను త్వరగా గుర్తించి సాధ్యమైనంత వేగంగా మరమ్మతులు చేపట్టి పునరుద్ధరిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

పాలమూరు ప్రాజెక్టు పనులు జరుగుతుంటే ఓర్వలేకే కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారని మంత్రి అన్నారు. వారి పాలనలో పాలమూరును పూర్తిగా ఎండగట్టిన ఘనులని ఎద్దేవా చేశారు. ఒకప్పుడు పాలమూరు పేదరికాన్ని చూపించి అప్పులు తెచ్చుకున్న ముఖ్యమంత్రులు ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదన్నారు. దేశంలోనే అత్యధిక వరి దిగుబడి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణను సీఎం కేసీఆర్ మార్చారని ప్రశంసించారు. తమను విమర్శిస్తే ఓట్లు రాలవని, ప్రజలు కాంగ్రెస్ నేతలపై రాళ్లు వేస్తారని హెచ్చరించారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు

### మంచినీరు, ఆహార పదార్థాల పంపిణీ
### ప్రజలను ఆదుకోవడంలో స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు

హైదరాబాద్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): వరద ప్రభావిత ప్రాంతాల్లో జలమండలి సహాయక చర్యలను వేగవంతం చేసింది. వారికి తోడు స్వచ్ఛంద సంస్థలు కూడా ఎవరికి వారు ముందుకు వచ్చిసాయం చేస్తున్నారు. పళ్లు,ఫలాలు, నీళ్లు, పాలు, బిస్కట్లు సరఫరా చేస్తున్నారు. వరద నీటిలో చిక్కుకున్న ప్రాంతాల్లో బోట్ల ద్వారా ప్రజలకు వాటర్ క్యాన్లు అందజేస్తున్నారు. ప్రజలకు సురక్షిత జలాలను అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. ముంపునకు గురైన ప్రాంతాల్లోని ప్రజలకు ట్యాంకర్ల ద్వారా జలమండలి అధికార యంత్రాంగం నీటిని సరఫరా చేస్తున్నది. పునరావాస కేంద్రాల్లోనూ వాటర్ ప్యాకెట్లు, క్యాన్ల ద్వారా తాగునీటిని అందిస్తున్నది. సిబ్బంది ఇంటింటికి తిరిగి బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ మాత్రలను పంపిణీ చేస్తున్నారు. నీట మునిగిన సంపులు, ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రపరిచిన తర్వాత క్లోరిన్ మాత్రలను కలిపి నీటిని వాడుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. భారీ వర్షాల కారణంగా పాడైన పైపులైన్లను పునరుద్ధరించి సరఫరా సాధారణ స్థితికి చేర్చుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా 24 గంటల్లో 10వేలకు పైగా నీటి నమూనాలను సేకరించి, నాణ్యత పరీక్షలు నిర్వహించి, స్వచ్ఛ జలాలను అందిస్తు న్నారు. ప్రజలకు కలుషిత నీటితో ఇబ్బందులు కలుగకుండా తాగునీటి నాణ్యత పరీక్షలు రెట్టింపు చేసినట్లు ఎండీ దానకిశోర్ తెలిపారు. తాగునీరు, కలుషిత నీటి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు అంతేకాకుండా పునరావాస కేంద్రాల్లో వాటర్ ప్యాకెట్లు, క్యాన్ల ద్వారా తాగునీటిని అందించాలని ఎండీ సూచించారు. మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు అదనంగా 700 మంది సిబ్బందిని నియమించుకునేందుకు, సీవరేజీ పనులు, మెరుగైన నీటి సరఫరా కోసంరూ. 1. 20 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఎండీ దానకిశోర్ ప్రకటించారు. సీవరేజీ సమస్యలపై ఫిర్యాదు వచ్చిన వెంటనే పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. ఇకపోతే చాంద్రాయణగుట్ట గుర్రం చెరువు కట్ట తెగి భారీగా వరద నీరు ప్రవహిస్తున్నది. గుర్రం చెరువు కట్టకు సమాంతరంగా ఉన్న కృష్ణా ఫేజ్-3 రింగు మెయిన్-1, 1500 ఎంఎం డయా పైపులైన్‌కు ఎలాంటి హాని కాకుండా ముందు జాగ్రత్తగా నగరానికి కృష్ణానది నుంచి మంచినీటిని తరలిస్తున్న ఫేజ్-3 సరఫరాను ఆదివారం ఉదయమే నిలిపివేశారు. దీంతో నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మైలార్‌దేవ్‌పల్లి, బుద్వేల్, హైదర్‌గూడ, అత్తాపూర్, సులేమాన్ నగర్, భోజగుట్ట, మెహిదీపట్నం, కార్వాన్, అల్లాబండ, షేక్‌పేట, లంగర్‌హౌజ్, కిస్మత్‌పూర్, మణికొండ, ఎంఎం పహాడి, మాదాపూర్, శాస్త్రీ నగర్, మల్లేపల్లి, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో నీటి సరఫరాపై ప్రభావం పడింది. కాగా, పునరుద్ధరణ పనులు పూర్తికావడంతో సోమవారం నుంచి యథావిధిగా నీరు అందిస్తామని అధికారులు తెలిపారు. పారిశుధ్య పనులు చేసే కార్మికులు మాస్కులు, హెల్మెట్ వంటి రక్షణ పరికరాలను ధరించాలని, విధుల్లో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని ఎండీ సూచించారు. రిజర్వాయర్ల శుద్ధి, మరమ్మతులు చేయడానికి, రిజర్వాయర్ ప్రాంగణాలు శుభ్రపరచడానికి అదనంగా రూ. 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎండీ వివరించారు. ఓఆర్ఆర్ రిజర్వాయర్లు శుద్ధి చేయడానికి మరమ్మతులకు ఒక్కో జీఎం రూ. 5 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. మరోవైపు ఆయా కాలనీల్లో తమకు సాయం అందడం లేదని పలు కాలనీల వసులు వాపోతున్నారు. తమను ఎవరు కూడా పలకరించడం లేదని, బురదనీటిలోనే మగ్గుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. అంటువ్యాధులు కూడా సోకే ప్రమాదం ఉందన్నారు. ఉప్పల్, తదితర ప్రాంతాల్లో అనేక కాలనీ వాసులు నాయకులను కోరుతున్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం : మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 19: ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వం నేనున్నానంటూ అండగా నిలుస్తుందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్‌లో మొన్న కురిసిన భారీ వర్షాలతో ఫిట్స్ (మూర్ఛ)తో నాలాలో పడి మృతి చెందిన మహమ్మద్ నవిూద్ కుటుంబానికి రూ.5లక్షల చెక్కు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైంది. ఈ మేరకు మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే సమిూద్ మృతి చెందడం బాధాకరమన్నారు.

సీఎం కేసీఆర్ ఈ విషయంపైగ్ర్భాంతి చెంది, వెంటనే కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశంతో రూ.5లక్షల ఆర్థిక సాయం చేయాలని ఆదేశించారని, ఈ మేరకు ఇంటికి వచ్చి చెక్కును అందజేసినట్లు చెప్పారు. ఆపదలో ఉన్నవారికి టీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వర్షాల కారణంగా ప్రజలు తీవ్ర



ఇటీవలి వరదలో మృతి చెందిన కూకటపల్లి ప్రాంతానికి చెందిన మహ్మద్ సమిూద్ కుటుంబానికి 5లక్షల చెక్కును అందచేసిన మంత్రి మల్లారెడ్డి

ఇబ్బందులు పడుతున్నారని, వారికి సైతం ప్రభుత్వం తరఫున నిత్యావసరాలు అందజేస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూసుకుంటామన్నారు. వారి వెంట కార్పొరేటర్ సభిహ బేగం ఉన్నారు.

# జగన్ లేఖ కలకలం ఇప్పట్లో తొలగేనా

### న్యాయ వ్యవస్థ ఎలాంటి పరిష్కారం చూపుతుందో
### సర్వత్రా చర్చగా సాగుతున్న రాజకీయాలు

అమరావతి,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): ఎపిలో సిఎం జగన్ సుప్రీం జడ్జికి రాసిన లేఖ ఇప్పుడు కలకలం రేపుతోంది. ఆయన ఏ ఉద్దేశ్యంతో రాసినా నిజానికి అవినీతిపై విచారణలు వేగవంతం కావడం ద్వారా పాలకులను కట్టడి చేసేందుకు న్యాయవ్యవస్థ ముందుకు రావాలి. అవినీతి అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్షించాలన్న సామాజికవేత్త అన్నా హజారే స్ఫూర్తిని కొనసాగించాలి. పటిష్ట లోక్‌పాల్ వ్యవస్థ ఉండవుంటే ఇవాళ రోజువారీ విచారణలకు సుప్రీం ఆదేశించి ఉండేది కాదు. పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుప్రీం సిజెకు లేఖ రాయడం, హైకోర్టు తీర్పులను తప్పుపట్టడం, తీర్పులను అమలు చేయకపోవడం వంటి చర్యలు కలకలం రేపుతున్నాయి. న్యాయమూర్తులకు నైతిక మద్దతు ఇవ్వడం పౌర సమాజం బాధ్యత. అలాగే అన్యాయ మూర్తులు ఉంటే వారిని కూడా ప్రశ్నించాల్సిందే. కానీ దానికి ఓ పద్దతి ఉందని గుర్తించాలి. అసూయ, ద్వేషాలు న్యాయ వ్యవస్థ ఔన్నత్యానికే సవాల్‌గా పరిణమించడం విషాదకరం. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి రమణపై చీఫ్ జస్టిస్ బోబడ్డేకు చేసిన ఫిర్యాదును తక్కువ చేయడానికి వీల్లేదు. భారత ప్రధాన న్యాయమూర్తిగా నియమి తులు కావలసి ఉన్న జస్టిస్ రమణపై జగన్ చేసిన ఫిర్యాదును న్యాయవాదుల సంఘాలతో పాటు పలువురు న్యాయ నిపుణులు తీవ్రంగా తప్పుబట్టారు. ఫిర్యాదు వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి? జగన్‌ను ఇలా ఎందుకు చేశార్నది ఇప్పుడు సర్వత్రా చర్చిస్తున్నారు. జగన్ చేసిన ఆరోపణలపై విచారణ జరపాలని కొంతమంది న్యాయ నిపుణులు కోరడం కూడా గమనించాలి. అయితే కాబోయే ప్రధాన న్యాయమూర్తిపై ఫిర్యాదు చేసే నైతికత జగన్మోహన్‌రెడ్డికి ఉందా? పలు అవినీతి కేసులలో జగన్ నిందితుడు. జస్టిస్ రమణ నేతృత్వంలోని ధర్మాసనం ఇచ్చిన తాజా ఆదేశాల ప్రకారం జగన్‌పై ఉన్న కేసుల విచారణను ఏడాదిలోగా ముగించాల్సి ఉంటుంది. తనకు శిక్షపడే అవకాశం ఉన్న కేసుల విచారణను వేగవంతం చేయడం నచ్చని కారణంగానే జస్టిస్ రమణను ముఖ్యమంత్రి సిఎం జగన్ జస్టిస్ రమణపై దురుద్దేశంతో ఆరోపణలు చేశారని స్పష్టమవుతోందన్న విమర్శలు పెరిగాయి. కాబోయే భారత ప్రధాన న్యాయమూర్తినే ఆత్మరక్షణలోకి నెట్టగలిగితే, మొత్తం న్యాయ వ్యవస్థనే ఆత్మరక్షణ లోకి నెట్టవచ్చన్నది జగన్ లక్ష్యంగా ఉందా అన్నది కూడా తేలాల్సి ఉంది. అయితే ఇక్కడ ఓ విషయం గమనించాలి. జగన్ ఫిర్యాదుపై కోర్టు ధిక్కరణలు నమోదయ్యాయి. జగన్ కేసులపై తోణ విచారణ జరపాలన్న డిమాండ్ పెరిగింది. న్యాయ నిపుణుల నుంచి కూడా జగన్‌కు మద్దతు కొరవడింది. ఈ పరిణామాన్ని ముఖ్యమంత్రి జగన్ ఊహించ ఉండకపోవచ్చు. ఆర్థిక నేరాలకు సంబంధించి తీవ్రమైన అభియోగాలు జగన్మోహన్ రెడ్డిపై ఉన్నాయి. ఆర్థిక నేరాలకు సంబంధించిన తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న జగన్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ సుప్రీం కోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

# ఏపీలో భారీ వర్షాలు... ఆ జిల్లాలకు మరింత ముప్పు...



అమరావతి, అక్టోబర్ 19: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరానికి దగ్గరలో పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో 1.5 కి.మీ ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నది. దీని కారణంగా ఉత్తర కోస్తాంధ్ర యానాంలో ఈరోజు ఉరుములు, మెరుపులతో పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు చాలాచోట్ల కురిసే అవకాశం ఉంది. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉన్నది. రేపు ఉత్తర కోస్తాంధ్రలో ఉరుములు, మెరుపులతో పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి ఉత్తర కోస్తాంధ్రలో ఉరుములు, మెరుపులతో పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది.

భారీ నుంచి అతిభారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఈరోజు దక్షిణ కోస్తాంధ్రలో ఉరుములు, మెరుపులతో పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉంది. ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. రేపు దక్షిణ కోస్తాంధ్రలో ఉరుములు, మెరుపులతో పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు చాలాచోట్ల కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి దక్షిణ కోస్తాంధ్రలో ఉరుములు, మెరుపులతో పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది. భారీ నుంచి అతిభారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

# క్రికెట్ అసోసియేషన్‌లో అక్రమాలు

### ఫరూక్ అబ్దుల్లా పాత్రపై ఇడి విచారణ

శ్రీనగర్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లాను ఈడీ ప్రశ్నిస్తోంది. జమ్ముకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌లో నిధుల గోల్‌మాల్ విషయంలో ఫరూక్‌ను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ విచారణ శ్రీనగర్‌లోనే జరుగుతోంది. జమ్మూ కశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ లో 113 కోట్ల అక్రమం జరిగింది. దీనిని జమ్మూ పోలీసులు కూడా విచారణ చేస్తున్నారు. ఆ తర్వాత దీనిని కోర్టు సీబీఐకి అప్పజెప్పింది. ఆ తర్వాత దీనిపై ఈడీ ఓ కేసును నమోదు చేసింది. ఈ నేపథ్యంలోనే ఫరూక్ ను ఈడీ ప్రశ్నిస్తోంది. ఈ వ్యవహారంపై ఆయన కుమారుడు, మాజీ ముఖ్యమంత్రి ఒమర్ స్పందించారు. తమ ఇంటిపై ఈడీ ఎలాంటి దాడులు చేయలేదని ప్రకటించారు. ఈడీ సమన్లకు పార్టీ తరపున సమాధానం ఇస్తామని తెలిపారు. ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలంటూ కశ్మీర్ వేదికగా కొత్త కూటమి ఆవిర్భవించిన నేపథ్యంలోనే కేంద్రం ఇలాంటివి చేస్తోందని ఒమర్ ఆరోపించారు.

# ఎక్స్‌ప్రెస్‌వే నుంచి అమరావతి అవుట్!

### దిశమారిన అనంత-అమరావతి ప్రాజెక్టు
### చిలకలూరిపేట దాకే రహదారి పరిమితం

అమరావతి,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): అనంతపురం-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టు రాతను జగన్ ప్రభుత్వం మార్చేసింది. ప్రాజెక్టును 335 కిలోమీటర్లకు కుదించింది. అమరావతి, దాని పరిసర ప్రాంతాలున్న 60 కిలోమీటర్ల మేర రహదారి ప్రతిపాదనను తొలగించి ప్రాజెక్టును చిలుకలూరిపేటకే పరిమితం చేసింది. రాష్ట్ర విభజన అనంతరం అమరావతిని రాజధానిగా ప్రకటించాక వెనుకబడ్డ రాయలసీమను రాజధానికి అనుసంధానించేందుకు అనంతపురం-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేను 2016లో ప్రతిపాదించారు. అనంతపురం, కడప, కర్నూలు, ప్రకాశం, గుంటూరు మీదుగా అమరావతికి నాలుగు, ఆరు వరుసల రహదారిని ప్రతిపాదించారు. 550 కి.మీ. పొడవైన రహదారిలో కొత్తగా 394.80 కి.మీ. మేర నిర్మించాల్సి ఉంది. అప్పటికే కర్నూలు, కడప జిల్లాల్లో 163 కి.మీ. మేర రహదారి నిర్మాణం జరిగింది. అనంతపురం జిల్లా మర్రూరు నుంచి అమరావతి పరిధిలోని పెదపరిమి వరకు రహదారిని చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం అప్పట్లో ప్రతిపాదించింది. ఇందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. భూ సేకరణకయ్యే రూ. 2200 కోట్లలో ఏపీ సగం ఖర్చు భరించాలన్న షరతుకు రాష్ట్రం అంగీకరించింది. డీపీఆర్‌లు ఆమోదం పొందాక ఎక్స్‌ప్రెస్ వే కు 544ఎఫ్‌గా నంబర్ కేటాయించారు. ఆ తర్వాత కేంద్రం తీసుకొచ్చిన భారతమాల పథకంలో తొలి దశ కింద ఈ ప్రాజెక్టును చేపడతామని కేంద్ర రోడ్డురవాణా, జాతీయ రహదారుల శాఖ (ఎంఓఆర్‌టీహెచ్) వెల్లడించింది. ఇదంతా నిరుడు అక్టోబరు నాటి మాట! జగన్ సీఎం అయ్యాక 3 రాజధానులను తెరపైకి తెచ్చారు. దీనిప్రకారం.. రాజధానిగా అమరావతి ఎలాగూ ఉండదు కాబట్టి అనంత- అమరావతి ఎక్స్‌ప్రెస్ వే పొడవును తగ్గించాలని భావించారు. భూ సేకరణ వ్యయం ఎక్కువవతోందని, దాన్ని భరించడం కష్టంగా ఉన్న కారణంగానే 59.80 కి.మీ. (చిలకలూరిపేట-పెదపరిమి) రహదారిని తొలగించారు.దీనివల్ల 3,700 కోట్లమేర భారం తగ్గుతోందని ప్రభుత్వం అంటోంది. అదే సమయంలో ఈ ప్రాజెక్టును అనంతపురం నుంచి బెంగళూరు వరకు విస్తరింపచేయాలని ప్రతిపాదించింది. ఒకవేళ కేంద్రం ఆమోదించి ఆ విధమైన విస్తరణ కోసం భూసేకరణ చేయాల్సివస్తే ఆ భారాన్ని మోయాల్సింది రాష్ట్ర ప్రభుత్వమే కదా! అప్పుడు మాత్రం ఈ ప్రాజెక్టు వ్యయం పెరగదా? అంటే సమాధానమే లేదు. ప్రాజెక్టు వ్యయం రూ. 25వేలకోట్లపైనే కానుందని ముందుగా వేసిన అంచనా. తాజా నివేదికలో రూ. 19,877కోట్ల వ్యయం కానుందని పేర్కొన్నారు.

# ఇంజనీరింగ్, ఫార్మసీ సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

### -23 నుంచి 27వ తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలన

కర్నూలు,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): ఏపీ ఎంసెట్-2020 అర్హత సాధించిన ఎంపీసీ స్ట్రీమ్ విభాగంలో ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల సీట్ల భర్తీకి ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు విద్యార్థ్వత ధ్రువపత్రాల పరిశీలన జరగనున్నట్లు తాండ్రపాడు జి.పుల్లారెడ్డి పాలిటెక్నికల్ కాలేజీ ప్రిన్సిపాల్, సెంటర్ కో ఆర్డినేటర్ కిషోర్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓబీసీ అభ్యర్థులు రూ.1200, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు

రూ.600 ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. విద్యార్థ్వత ధ్రువపత్రాలలో మార్పులు చేర్పుల కోసం సహాయ కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. ఈ హెల్ప్ లైన్ కేంద్రాలు ఉదయం 9 నుంచి ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఈ నెల 23వ తేదీన 1వ ర్యాంకు నుంచి 20,000 ర్యాంకు వరకు, 24వ తేదీన 20,001 నుంచి 50,000 ర్యాంకు వరకు, 25వ తేదీన 50,001 నుంచి 80,000 ర్యాంకు వరకు, 26న 80,001 నుంచి 1,10,000 ర్యాంకు వరకు, 27న 1,10,001 నుంచి చివరి ర్యాంకు వరకు అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో తాండ్రపాడు వద్ద ఉన్న జి.పుల్లారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, నంద్యాలలో ఈఎస్‌సీ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో కౌన్సెలింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఏపీ ఎంసెట్ ర్యాంకు కార్డు, ఏపీ ఎంసెట్ హాల్ టికెట్, మార్క్స్ మెమో, టీసీ, బర్త్ సర్టిఫికేట్, స్టడీ సర్టిఫికేట్ (ఆరు నుంచి ఇంటర్ వరకు), బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల వారు మీసేవలో పొందిన కుల ధ్రువీకరణ పత్రాలు, దివ్యాంగులు పీహెచ్ సర్టిఫికెట్లు, జిల్లా మెడికల్ బోర్డును పొందిన సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.

# సందడి చేసిన బాబు మోహన్...సంపూర్ణేష్‌బాబు

విజయవాడ,అక్టోబర్19(ఆర్ఎన్ఎ):సినీ నటుడు బాబూమోహన్, యువ హాస్య నటుడు సంపూర్ణేష్ బాబు విజయవాడ బస్టాండ్ ఎదురుగా నక్షత్ర కన్వర్షన్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత దేవినేని అవినాష్, కోగంటి సత్యం, కన్వెన్షన్ అధినేత రవ్వ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ రామలింగారెడ్డి సెంటిమెంట్

## కాంగ్రెస్ ..చెరుకు ముత్యం రెడ్డి కమిట్‌మెంట్
## దుబ్బాక ఎన్నికల్లో గట్టిగా ప్రయత్నం చేస్తోన్న కాంగ్రెస్

సిద్దిపేట,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): దుబ్బాక ఉప ఎన్నికను సీరియస్‌గా తీసుకున్న కాంగ్రెస్ ప్రచారంలో స్పీడు పెంచింది. ప్రజల్లోకి దూసుకుని వెళుతోంది. గ్రామగ్రామాన ఇన్‌ఛార్జీలు పనిచేస్తున్నారు. టీఆర్ఎస్ పాలనపైనే ప్రధానంగా అస్త్రాలను సంధిస్తున్నారు. అలాగే దివంగత ఎమ్మెల్యే చెరుకు ముత్యం రెడ్డి ఛరిష్మాపై బాగా ఆధారపడింది. ఆయన పేరుతోనే ప్రచారంలో ముందుకు సాగుతోంది. అధికార పార్టీ రామలింగారెడ్డి సెంటిమెంట్‌తో ప్రచారం చేస్తుంటే...కాంగ్రెస్ పార్టీ ముత్యం రెడ్డికమిట్‌మెంట్‌ను తెరపైకి తెచ్చి ప్రచారం చేస్తోంది. ఇద్దరు నేతలకు ప్రజల్లో ఆదరణ ఉండవే ఇందుకు ప్రధానకారణంగా భావించాలి.

ముత్యం రెడ్డి కుమారుడు చెరుకు శ్రీనివాస రెడ్డి ప్రజలకు బాగా సుపరిచితుడు కావడంతో ఆయన కూడా ప్రచారంలో దూసుకుని పోతున్నారు. అధికార టీఆర్ఎస్‌ను ఇరుకున పెట్టేందుకు యత్నిస్తున్నారు.

ఇలా కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఉప ఎన్నికను సీరియస్‌గా తీసేఉకుంది. ఎన్నికను మాత్రం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గతంలోలాగా కాకుండా దుబ్బాక ఎన్నికకు మాత్రం క్షేత్రస్థాయిలో రంగం సిద్ధం చేసుకుంది. అధికార టీఆర్ఎస్‌ను ఢీకొనడం అంత ఈజీ కాదు. అయినా ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయన్న దాని కంటే ప్రయత్న లోపం లేకుండా చూసుకుంటుంది. అభ్యర్థి బలమైన వాడైతే అధికార పార్టీతో గట్టిగానే పోట్లాడవచ్చని లెక్కలు వేసింది.

టీఆర్ఎస్‌లో ఉన్న ముత్యం రెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డికి గాలం వేసింది. అక్కడి నుండి కాంగ్రెస్ ఉప ఎన్నికలకు ప్లాన్ సిద్ధం చేసుకుంది. ఈ విషయంలో మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ మంత్రాంగం ఫలించింది. ముత్యంరెడ్డికి ఉన్న ఇమేజ్ ను క్యాష్ చేసుకోవడానికి శ్రీనివాస్ రెడ్డిని బరిలో నిలిపితే పోటీ బలంగా ఉంటుందని బావించిన దామోదర రాజనర్సింహ అందుకు అనుగుణంగా పావులు కదిపి సక్సెస్ అయ్యారు. అప్పటి వరకు ఎన్నికలపై పెద్దగా ఆశలు లేని కాంగ్రెస్‌లో చిన్న ఆశ మాత్రం కలిగింది.. దుబ్బాక ఉప ఎన్నికల్లో బీజేపీ కంటే వెనక పడిపోతే

... భవిష్యత్‌కి కష్టమని భయపడింది. కానీ ముత్యంరెడ్డి ఇంటి నుండి అభ్యర్థి అవ్వడంతో టీఆర్ఎస్‌కి గట్టి పోటీని ఇస్తామని ధీమాకు వచ్చింది. అభ్యర్థి ఎంపిక తరవాత... ప్రచారం పై కూడా సీనియర్ నాయకులంతా కసరత్తు చేశారు. గ్రామానికి ఓ నాయకుడు .. మండలానికి నలుగురు సీనియర్లకు బాధ్యతలు అప్పగించింది. పీసీసీ చీఫ్ ఉత్తమ్ కూడా దుబ్బాక మండలం బాధ్యతలు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. రేవంత్ రెడ్డి.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. దామోదర రాజనర్సింహ... షబ్బీర్ అలీ. సీఎల్పీ నేత భట్టి లాంటి వాళ్లంతా ఇంఛార్జీలుగా బాధ్యతలు తీసుకున్నారు. గ్రామం యూనిట్‌గా నాయకులను రంగంలోకి దించింది. ఎక్కడి వారు అక్కడే ఉండటం... ప్రభుత్వం వైఫల్యాలు... ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి పనులు చెప్పడం అజెండాగా పెట్టుకున్నారు. అదే అజెండాను పక్కకు పోనీయకుండా, టిఆర్ఎస్ వైఫల్యాలను ఎత్తుకుని ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర నాయకత్వం అంతా దుబ్బాకలో ఉంటే క్యాడర్లోఓ జోష్ వస్తుందనే భావనలో ఉంది. అందుకే దుబ్బాక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ... ప్రభుత్వ వైఫల్యం... చెరుకు ముత్యంరెడ్డి ఓటు బ్యాంకుని నమ్ముకుంది. బీజేపీని కట్టడి చేయడం కాంగ్రెస్ ముందున్న తక్షణ కర్తవ్యం. అదే పనిలో ఉంది రాష్ట్ర నాయకత్వం. రాష్ట్ర పార్టీ ఇంఛార్జి ఠాగూర్ మాణిక్కం కూడా ఇప్పటికే రెండు మూడు పర్యాయాలు నియోజకవర్గంలో పర్యటించారు. నాయకుల పర్యటనతో నియోజకవర్గ క్యాడర్‌లో కొంత ఆత్మస్థైర్యం పెరిగింది. గడిచిన రెండు ఎన్నికల్లో.. కాంగ్రెస్ ఈ సీటు గురించి పట్టించుకోలేదు. ముందస్తు ఎన్నికల్లో జనసమితికి సీటు వదిలేసింది కాంగ్రెస్. దింతో క్యాడర్ కూడా కొంత సైలెంట్ అయ్యింది. ఇప్పుడు ఉప ఎన్నికలు రావడంతో.. మళ్ళీ పార్టీ క్యాడర్ ఉత్తేజంగా పనిచేస్తోంది.గతంలో కంటే మెరుగైన ఫలితం వస్తుందనే ధీమా పార్టీలో కనిపిస్తోంది. ఇప్పుడు ఫలితం ఎలా ఉన్నా... భవిష్యత్ మాత్రం మనదే అనే ధీమాతో ఉంది. అభివృద్ధి సిద్దిపేట, గజ్వెల్‌లకే పరిమితంకావాలా...దుబ్బాకకు అవకాశం వద్దా అన్న సెంటిమెంట్ కూడా జోడిస్తున్నారు. అందుకే ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి... సెంటిమెంట్‌ని తెర మీదకు తెచ్చింది. ఇది కొంత పార్టీకి కలిసి వస్తుందని అంచనా వేసుకుంటున్నారు నేతలు. అధికార పార్టీ నుండి మంత్రి హరీష్ రావు అన్ని తానై నడిపించడంతో... కాంగ్రెస్ నాయకులు అంతా... హరీష్ రావు టార్గెట్‌గా ప్రచారం చేస్తున్నారు. సిద్దిపేటలో జరిగిన అభివృద్ధి దుబ్బాకలో ఎందుకు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. దుబ్బాకలో బీజేపీ రెండో ప్లేస్ లోకి వస్తే కాంగ్రెస్‌కి రాజకీయంగా ఇరకాటంలో కి నెట్టినట్టు అవుతోంది. అధికార పార్టీకి అన్ని హంగులు ఉండటం చాలా అంశాల్లో కలిసి వచ్చినా... తక్కువ వనరులు ఉన్నా కనీసం గౌరవ ప్రదంగ ఫలితాలు రావాలని చూస్తోంది కాంగ్రెస్. అధికార పార్టీ పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేస్తుందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. అయితే... పార్టీని వనరులు లేకపోవడంతో గ్రామాల వారీగా నాయకులకు బాధ్యతలు అప్పగించింది పార్టీ. స్థానికంగా అయ్యే ఖర్చులు గ్రామ బాద్యులనే భరించాలని సూచించింది. మండల ఇంఛార్జీలు... ఏదైనా సాయం చేసేలా చూడాలని కూడా పార్టీ దిశా నిర్దేశర చేస్తోంది. ఇలా అభ్యర్థి మీద ఆర్థిక భారం పడకుండా చూడాలని చూస్తోంది.

# ఎంపీ బండి సంజయ్‌కు మంత్రి హరీష్ రావు సవాల్



సిద్దిపేట,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): దుబ్బాక ఉప ఎన్నికలో అసత్య ప్రచారాలతో లబ్ది పొందాన్న బిజెపి ఎత్తుగడలు ఫలించవని, ప్రజలు వారికి గట్టిగా బుద్ది చెప్పడం ఖాయమని ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉప ఎన్నిక నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలపై మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో ఖండించారు. అబద్దాలు చెప్పి రాజకీయ లబ్ది పొందాలని బీజేపీ నాయకులు చూస్తున్నారు. అది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని మంత్రి సూచించారు. వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్‌తో పాటు కేసీఆర్ కిట్‌పై బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారంపై కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కు మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. ఈ అసత్యాలను రుజువు చేయాలని లేకుంటే ముక్కునేలకు రాయాలని బండి సంజయ్‌కు మంత్రి సవాల్ విసిరారు. దుబ్బాక ఉప ఎన్నిక ప్రచారంలో బీజేపీ నాయకులు అసత్యాలు ప్రచారాలు చేస్తున్నారని హరీష్ రావు తెలిపారు. బీడీ కార్మికులకు ఇచ్చే పెన్షన్‌లో కేంద్రమే రూ. 1600 ఇస్తుందని, రాష్ట్రం కేవలం రూ. 400 ఇస్తున్నట్లు చెబుతున్నారు. బీడీ కార్మికులకు కేంద్రం 16 పైసలు కూడా ఇవ్వడం లేదని హరీష్ రావు తేల్చిచెప్పారు. ఇవన్నీ నిజమే అయితే.. చర్చకు సిద్ధంగా ఉండాలని బండి సంజయ్‌కు హరీష్ రావు సవాల్ విసిరారు. దుబ్బాక పాత బస్టాండ్ వద్ద ప్రజల మధ్యే చర్చ పెడుదామన్నారు. ఒక వేళ బీడీ కార్మికులకు కేంద్రం రూ. 1600 పెన్షన్లు ఇస్తున్నట్లు నిరూపిస్తే తాను ఆర్థిక మంత్రి పదవికి, సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీష్ రావు స్పష్టం చేశారు. ఒక వేళ నిరూపించకపోతే బండి సంజయ్ అదే పాత బస్టాండ్ వద్ద ముక్కు నేలకు రాస్తాడా? అని హరీష్ రావు సవాల్ విసిరారు. దీనికి సిద్ధమనుకుంటే.. బీజేపీ నాయకులే తేదీని డిసైడ్ చేయాలన్నారు. బద్ధపు పునాదుల మీద రాజకీయాలు చేస్తామంటే డిపాజిట్ గల్లంతు అవడం తప్ప సాధించేదేమి ఉండదు అని మంత్రి అన్నారు. అబద్దాలు చెప్పడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ఎదుటి పార్టీల మీద బట్ట కాల్చి మీద వేయడం సరికాదు. దుబ్బాక ప్రజలు వాస్తవాలను గమనించాలి. లెక్క లేకుండా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. హుజుర్‌నగర్‌లో అబద్దాలు చెప్పినందుకే బీజేపీ అభ్యర్థిని నాలుగో స్థానంలో నిలబెట్టారు. ఇక్కడ కూడా అదే జరుగుతుందన్నారు. పచ్చి అబద్దాలు చెబుతున్న బీజేపీ నాయకులకు దుబ్బాక ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మంత్రి హరీష్ రావు అన్నారు. దుబ్బాక ప్రజలు బీజేపీ నేతలను క్షమించరు అని చెప్పారు. తెలంగాణపై ప్రేమ ఉంటే కాళేశ్వరం లేదా పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా తెచ్చేందుకు కృషి చేయాలి. కానీ అబద్దాలు చెప్పి ప్రజలను మభ్య పెట్టొద్దు అని మంత్రి సూచించారు. మీడియా సమావేశంలో ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# మీర్‌పేట చెరువుకు పొంచివున్న ప్రమాదం

## చెరువు కట్టకు పగుళ్లతో అధికారుల అప్రమత్తం
## ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశాలు
## బాపూర్ చెరువుకు ఇప్పటికే గండితో ప్రజల ఇక్కట్లు

హైదరాబాద్,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): ఇటీవల కురిసిన వర్షాలకు హైదరాబాద్‌లో వరద పోటెత్తిన విషయం తెలిసిందే. దాదాపు అన్ని ఏరియాలనూ వరద ముంచెత్తింది. దీంతో చాలా మంది వరదలో కొట్టుకుపోయారు. మరోవైపు మీర్‌పేట్ పెద్దచెరువు ప్రమాదకరంగా మారినట్టు అధికారులు గుర్తించారు. చెరువు కట్టకు నాలుగు చోట్ల ప్రమాదం ఉందని, దిగువ వైపు లీకేజీ ఏర్పడిందని పేర్కొన్నారు. ఎక్కడెక్కడ లీకేజీలు ఏర్పడ్డాయో అక్కడ కట్టపై ఇరిగేషన్, మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు మార్కింగ్ చేశారు. దాంతో చెరువు కట్ట పటిష్టతపై ఆందోళన వ్యక్తమవుతోంది. దిగువన గల ముంపు కాలనీల ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఇప్పటికే చెరువు ఎగువ, దిగువన గల ఎనిమిది కాలనీలు పూర్తిగా నీట మునిగాయి. వాటిలోని కొందరు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రజలుసురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. గతంలో పెద్దచెరువు కట్టను తొలిచి కృష్ణా పైపులైన్లు నిర్మించారు. దాంతో కట్ట పటిష్టత దెబ్బతిన్నదని తెలుస్తోంది. చెరువులో తక్కువ స్థాయిలో నీరున్నప్పుడే దిగువకు నీరు పారేదని, ఇప్పుడు నిండు కుండలా మారడంతో సమస్య ప్రమాదకర స్థాయికి చేరిందని అధికారులు సైతం స్పష్టం చేస్తున్నారు. చెరువు కట్టను తవ్వి పైపులైన్లు ఎలా వేశారు.. దీనికి ఎవరు అనుమతులు ఇచ్చారన్నది తేలాల్సి ఉంది. అడ్డదిడ్డంగా వేసిన కృష్ణా పైపులైన్ వల్లనే కట్ట పటిష్టత దెబ్బతిన్నట్టు స్పష్టమవుతోంది. ఇప్పటికే మీర్‌పేట్ మంత్రాలచెరువు ఒక వైపు కోతకు గురై ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా పెద్దచెరువుకు సైతం ప్రమాదం ఉన్నట్టు అధికారులు గుర్తించడంతో మొత్తం మీర్‌పేట్ వణుకుతోంది. కాగా చెరువు కట్టపై చెత్తవేసి మరింత ప్రమాదకరంగా మార్చారని, చెత్తతో కట్ట పటిష్టత పెరుగుతుందా? అని 29వ వార్డు కార్పొరేటర్ నీలారవినాయక్ ప్రశ్నించారు. ఆదివారం ఆమె కట్టపై పర్యటించి అధికారుల తీరును విమర్శించారు.

ఇప్పుడున్న పరిస్థితుల్లో చెరువు కట్టల పటిష్టతకు శాశ్వత చర్యలు తీసుకునే అవకాశం ఎంతమాత్రం లేదని ఇరిగేషన్ అధికారులు పేర్కొంటున్నారు. తాత్కాలికంగా ఇసుక బస్తాలు వేసి కొంత మేరకు ప్రమాదాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. వానలు తగ్గి వరద ప్రవాహం ఆగిపోతేనే శాశ్వత చర్యలు తీసుకోగలుగుతామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అలాగే పాతబస్తీలో బాలాపూర్ గుర్రం చెరువు కట్ట తెగిపోయింది. దీంతో వరద ప్రవాహానికి వాహనాలు కొట్టుకుపోతున్నాయి. జనాలు భయంతో ఇళ్లపైకి ఎక్కారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, జీహెచ్ఎంసీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగారు. అయితే ప్రమాదాన్ని ముందే పసిగట్టిన అధికారులు రెండు రోజుల క్రితమే గుర్రం చెరువుకు గండికొట్టారు. శనివారం సాయంత్రం పడిన భారీ వర్షంతో గుర్రం చెరువు మళ్లీ నిండింది.

వరద నీరు భారీగా వచ్చి చేరడంతో చెరువు కట్ట పూర్తిగా తెగిపోయింది. హఫీజ్ బాబా నగర్ ప్రాంతంలో ఇళ్లలోకి వరద వచ్చి చేరుతోంది. ఫూల్ బాగ్ ఉమర్ కాలనీ, శివాజీ నగర్, రాజీవ్ నగర్ ప్రాంతాల్లో కూడా వరద నీరు ప్రవేశించింది. దీంతో అప్రమత్తమైన అధికారులు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

తాజాగా రాజేంద్రనగర్ పీఎస్ పరిధి అత్తాపూర్ ముష్క్ మహల్ ప్రాంతంలో కుళ్ళిపోయిన స్థితిలో ఉన్న గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 'బి-ఫిజ్' పేరుతో ఫ్రూట్ ప్లస్ ఫిజ్ కొత్త ఉత్పత్తి పార్లే ఆగ్రో

వైజాగ్, అక్టోబర్, 19: భారతదేశపు అతిపెద్ద బేవరేజ్ కంపెనీగా ఉన్న పార్లే ఆగ్రో తమ సరికొత్త పానీయం బి-ఫిజ్‌తో భారతదేశంలోని బేవరేజ్ విభాగంలో మరొకసారి సంచలనం సృష్టించడానికి సిద్ధమైంది. ఆపిల్ జ్యూస్‌తో మిశ్రమమైన ఈ విశిష్ట మరియు రీఫ్రెషింగ్ మాల్ట్ ఫ్లేవర్ సహిత ఈ కార్బొనేటెడ్ డ్రింక్ అన్ని వయసు వర్గాల వినియోగదారుల రుచి అనుభవంలో విప్లవాత్మక మార్పు తీసుకు రావడానికి సిద్ధమైంది. అప్పీ ఫిజ్‌తో ఫ్రూట్ ప్లస్ ఫిజ్ ఆధారిత ఉత్పత్తి శ్రేణిలో అగ్రగామిగా ఉన్న పార్లే ఆగ్రో నుండి ఈ బి-ఫిజ్ ఒక సరికొత్త ఉత్పత్తిగా రానుంది. భారీస్థాయి మార్కెటింగ్, ఆకర్షించే ప్యాకేజింగ్ మరియు ఆకర్షణీయమైన ధర లాంటి అంశాలతో కార్బొనేటెడ్ సాఫ్ట్ డ్రింక్ విభాగంలో ఈ ఉత్పత్తి గొప్ప ప్రకంపనలు సృష్టించనుంది. ఈ కొత్త ఉత్పత్తిని గరిష్ట స్థా యిలో వినియోగదారులకు దగ్గర చేయడానికి మరియు దీని గురించిన అవగాహన పెంచడానికి జాతీయ స్థాయి బ్రాండ్ అంబాసిడర్‌గా మెగా-స్టార్ ప్రియాంకా చోప్రా జొన్స్‌ను దక్షిణ భారతదేశపు బ్రాండ్ అంబాసిడర్‌గా జూనియర్ ఎన్.టి.ఆర్‌ను ఎంచు కున్నారు. ఈ ఉత్పత్తి ఆవిష్కరణ సందర్భంగా పార్లే ఆగ్రో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సియంట్ నదియా చౌహాన్ మాట్లాడుతూ,"తమ వినియోగదారుల అనుభవాన్ని మ రింత సంవృద్ధం చేయడానికి పార్లే ఆగ్రో ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుంది. వినియోగదారుల్లో ఉత్సాహం రేకెత్తించే రుచి మరియు అనుభవాలు అందించడం కోసం సరిహద్దులను విస్తరించడం మరియు నిరంతం శ్రమించడం మాకు ఇష్టం. ఆ ప్రయత్నంలో ఒక భాగంగానే బి-ఫిజ్ తీసుకొచ్చాం. ప్రత్యేకించి రూ. 10 ధరతో మార్కెట్లో ఈ ఉత్పత్తికి సాటిలేని స్థానం అందించనున్నాం. పార్లే ఆగ్రో ఇప్పటికే తన అప్పీ ఫిజ్‌తో ఫ్రూట్ ప్లస్ ఫిజ్ డ్రింక్ విభాగంలో దాదాపు 99% మార్కెట్ వాటాతో ఆధిపత్యం చెలాయిస్తోంది. అప్పీ ఫిజ్ అనేది అత్యంత ప్రశంసనీయ బేవరేజెస్‌లో ఒకటిగా ఉండడంతో పాటు నేడు భారతదేశంలో అత్యంత వేగంగా అమ్ముడవుతున్న కార్బొనేటెడ్ డ్రింక్స్‌లలో ఒకటిగా అూఆ మార్కెట్లో గణనీయమైన స్థానం సాధించింది.

# బిసి కార్పొరేషన్ల ఏర్పాటుతో చరిత్ర తిరగి రాస్తాం

ఏలూరు,అక్టోబర్19(ఆర్ఎన్ఎ):ఏలూరు బిసి గర్జనలో ఇచ్చిన మాటను నిలబెట్టుకొని దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయని విధంగా బిసిలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి 56కార్పొరేషన్స్ ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరెడ్డి చరిత్ర తిరగ రాసారని ఏపి డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని పేర్కొన్నారు. 2019ఫిబ్రవరి 17న ఏలూరు నియోజకవర్గంలో నాడు ప్రతిపక్ష నాయకుడు హోదాలో బిసి గర్జనలో పాల్గొని అన్ని కులాలకు కార్పొరేషన్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన మేరకు నేడు 56 కార్పొరేషన్స్ ఏర్పాటు చేసి మాట తప్పం మడమ తిప్పం అని మరోసారి నిరూపించు కున్నారన్నారు. ఇది తనకు ఎంతో గర్వంగా ఉందని మంత్రి ఆళ్ల నాని చెప్పారు. ఏలూరు నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరెడ్డి ఏ హామీ ఇచ్చిన అది అమలు అయి తీరుతుందని, ఏలూరులోనే డాక్టర్ వైస్సార్ ఆరోగ్య శ్రీ, వాహన మిత్ర కార్యక్రమం ప్రారంభం చేసారని, ఇప్పుడు బిసిలకు పెద్ద పీట వేస్తూ కార్పొరేషన్స్ ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరెడ్డికి ఏలూరు నియోజకవర్గం తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆళ్ల నాని పేర్కొన్నారు. బలహీన వర్గాల్లో నాయకత్వంను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం బిసిల్లో ఆత్మ గౌరవం ఇనుమడింప చేసిందని రాజకీయ చరిత్రలో ఎవరు చేయలేనిది చేసి చూపించిన నాయకుడు ముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరెడ్డి అని మంత్రి ఆళ్ల నాని అన్నారు. ఏలూరులోని తన కార్యాలయం నుండి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి ఏడాది 10వేలు కోట్లు బిసిలకు ఖర్చు చేస్తున్నారని, గత టీడీపి పాలనలో చంద్రబాబు బిసిలను ఓట్ బ్యాంకుగా వాడుకొని తర్వాత వాళ్ళను నిలువునా మోసం చేసారని మంత్రి ఆళ్ల నాని అన్నారు. 108, 104అంబులెన్సులు, ఆరోగ్య శ్రీ పథకాలు అమలు చేసి, కరోనా కష్ట కాలంలో రోగులకు ఉచితంగా వైద్యం అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరెడ్డిదని, నాడు నేడు కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలో పేద విద్యార్థులకు అమ్మ వడి, జగనన్న విద్యా కానుకలను అందిస్తున్నారని పేర్కొన్నారు.

రూ.500 సాయం ఏమూలకు సరిపోతాయి?

# వరదబాధితులకు సాయంపై గద్దె రామ్మోహన్

విజయవాడ,అక్టోబర్ 19(ఆర్ఎన్ఎ): భారీ వర్షాలు, వరదల వల్ల 7 సార్లు ఇళ్ళు మునిగి నష్టపోయిన బాధిత కుటుంబాలకు రూ.500 ఏ మూలకు సరిపోతాయని శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తూర్పు నియోజకవర్గంలో కృష్ణానదికి 7 సార్లు వరదలు వచ్చి రణదీవెనగర్, తారకరామానగర్, భూపేష్ గుప్తా నగర్ లో వేలాది ఇళ్ళు మునిగిపోయి కరకట్ట వానులు పెద్ద ఎత్తున నష్టపోతే, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఒక్క సారి కూడా వచ్చి వారిని పరామర్శించలేదని అన్నారు. వారు పడుతున్న బాధలు పట్టించుకోకపోగా వారిని ఆదుకునేందుకు కనీసం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ ఇంత వరకు వారికి రూపాయి కూడా సాయం చేయలేదని గుర్తు చేసారు. ఇప్పుడు వారికి రూ.500 ఆర్థిక సహాయం ఇవ్వాలని నిర్ణయించినట్లు రెవిన్యూ శాఖ నిర్ణయించడం పేదలను మోసం చేయడమేనని గద్దె రామమోహన్ పేర్కొన్నారు. ఇళ్ళు మునిగి, ఇంట్లో సామాన్లు నష్టపోయిన వరదముంపు బాధితులకు రూ.500 ఏమూలకు సరిపోతాయని ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి కుటుంబానికి రూ.10 వేలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవాలని గద్దె రామమోహన్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# వాతావరణ సంక్షోభ పరిష్కారం కోసం ... 'కౌంట్ అస్ ఇన్'

హైదరాబాద్, అక్టోబర్ 19 వాతావరణ సంక్షోభంను పరిష్కరించటమే లక్ష్యంగా శనివారం 'కౌంట్ అస్ ఇన్' అనే ప్రచారానికి శ్రీకారం చుట్టుతున్నారు.

భారతదేశంలో సంస్కృతి, క్రీడ, వినోదం, వ్యాపారం , పౌర సమాజంలో విస్తరించి ఉన్న వ్యక్తులు , సమూహాల యొక్క విభిన్న కూటమి తో ఒక బిలియన్ మంది ప్రజలను ప్రేరేపించే ప్రపంచ ఉద్యమ ప్రచారమైన 'కౌంట్ అస్ ఇన్' లో పాల్గొనడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు పేర్కొంటున్నారు.వాతావరణ సంక్షోభానికి పరిష్కారాలను వేగవంతం చేయడానికి టెడ్ ,ఫ్యూచర్ స్టీవార్డ్స్ సమర్పణలో కౌంట్ ఆస్ ఇన్ ప్రచారం అక్టోబర్ 10 శనివారం ప్రారంభించబడుతుందని

నిర్వహకులు తెలిపారు.వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే ముప్పును ఎదుర్కోవటానికి పౌరులను నిమగ్నం చేయవలసిన అవసరం ఉందన్నారు. కాలుష్యం, విపరీత వాతావరణం, వాతావరణ మార్పుల నుండి ఉత్పన్నమయ్యే సముద్ర తీరాలు భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలనే కాక, ఆర్థిక వ్యవస్థలను ఎక్కువగా అందోళన కలిగిస్తాయని ,ఈ క్రమంలో ఉద్గారాలను తీవ్రంగా తగ్గించి, తగిన చర్యలు తీసుకోవడానికి ప్రచారం సాగిస్తున్నట్టు చెప్పారు. వాతావరణ మార్పుల ప్రభావాలను నివారించడానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన పౌరుల నేతృత్వంలో ఈ ఉద్యమం ప్రస్తుతం వాతావరణ సమస్యలపై చురుకుగా లేని వ్యక్తులను నిమగ్నం చేయడంపై దృష్టి పెడుతుందని వివరించారు. కార్బన్ కాలుష్యం నుండి రక్షించడానికి వ్యక్తులు తీసుకోగల 16 ఆచరణాత్మక , అధిక ప్రభావ దశలను నిర్దేశిస్తూ కౌంట్ అస్ ఇన్ ప్రచారం జరుగుతోందని తెలిపారు..ఈ 16 దశలు యుఎన్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్‌లోని నిపుణుల నుంచి, పరిశోధనల నుండి తీసుకోబడినవని ,ఇవి అందరికీ ఒక ఆచరణాత్మక మార్గాన్ని అందిస్తాయని చెప్పారు

# పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయండి



హైదరాబాద్, అక్టోబర్ 19: ఉమ్మడి అదిలాబాద్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం అరణ్య భవన్‌లో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో పూర్తి ఆయకట్టుకు నీరు అందేలా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్ట్ పనులను సత్వరం పూర్తి చేయాలన్నారు. భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంతో పాటు వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేసేలా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు.

కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎమ్మెల్యేలు జోగు రామన్న, విఠల్ రెడ్డి, రేఖా శ్యాంనాయక్, దివాకర్ రావు, రాథోడ్ బాపురావు, ఆత్రం సక్కు, నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్ కుమార్, ఈఎన్సీ మురళీధర్ రావు, సీఎం ఓఎస్డీ శ్రీధర్ రావు దేశ్ పాండే, అదిలాబాద్ సీఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సారెస్పీ సీఈ శంకర్, తదితరుల పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాం : మంత్రి కొప్పుల



జగిత్యాల, అక్టోబర్ 19: ప్రజా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం వెల్గటూరు మండలంలోని స్తంభంపల్లి గ్రామంలో వడ్డెర కులస్తులకు భూ పంపిణీ చేశారు. వెల్గటూరు, రాజక్కపల్లె గ్రామాల్లో గౌడ కులస్తులకు 3 వేల ఈత మొక్కలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కండ్లుగా ముందుకు సాగుతున్నదని మంత్రి తెలిపారు.

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదన్నారు. నూతన రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుత్తేజం చేయడానికి సీఎం కేసీఆర్ పలు పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు.

స్తంభంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెం.1090లో (151 చదరపు గజాల)ప్లాట్లను వడ్డెర కులస్తులకు మంత్రి పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకానితో కలిసి పంపిణీ చేశారు.

అనంతరం ఎల్లంపల్లి ఎత్తిపోతల పథకం కాళేశ్వరం కాలువ లింక్-2 పంప్ హౌజ్ నిర్మాణంలో భాగంగా వెల్గటూర్, రాజక్కపల్లెలోని వేలాది తాటి,ఈత చెట్లు ముంపు బారిన పడ్డాయి. దీంతో ఉపాధి కోల్పోయిన గౌడ కులస్తులను ఆదుకోవడంలో భాగంగా మంత్రి 3,000 ఈత మొక్కలను వారికి పంపిణీ చేశారు. అలాగే, మండల కేంద్రంలో నిర్మించిన గౌడ సంఘం భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంల జిల్లా కలెక్టర్ జి.రవి, ఆర్డీవో మాధురి, తాసీల్దార్ రవీందర్ పాల్గొన్నారు.

## మాజీ హోంమంత్రి కోసం కౌన్సిలర్ పూజలు



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 19 (నేటినిజం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారులు, మాజీ హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్ సిరిగిరి రామచంద్రన్ రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఆయన ఆలయానికి చేరుకుని ముందుగా ఆలయంలోని ప్రధాన మొక్కుబడి అయిన కోడె మొక్కులు చెల్లించి, శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రామచంద్రన్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు సూచనల మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమం సమయంలో నాయిని నర్సింహా రెడ్డి ప్రత్యేక భూమిక పోషించారని, ఆయన ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, ఆయన ఆరోగ్యం త్వరగా కోలుకొని ప్రజాసేవలో పాలుపంచుకోవాలని ఆ దేవుడిని ప్రార్థించి ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు బత్తిని దేవరాజ్ ఆకుల దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రతి ఒక్కరికి పోలీసుశాఖ అండగా ఉంటుంది -జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 19 (నేటినిజం ప్రతినిధి)రాష్ట్రంలోని ప్రజలందరికీ పోలీసులు రక్షణ కవచంలా అండగా ఉంటుం ట్టుదని, ప్రజలతోపాటు తమ శాఖలో పనిచేసే పోలీస్ సిబ్బంది సైతం అండగా నిలిచి ఆదుకుంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. జిల్లాలో ఏ. ఆర్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తు ఇటీవల అనారోగ్యంతో మరణించిన సత్యనారాయణ కుటుంబానికి పోలీస్ శాఖ ద్వారా మంజూరైన రూ.4 లక్షల ఎక్సగ్రెసియాను. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాహుల్ హెగ్డే సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలను కంటికి రెప్పలా కాపాడే పోలీసులకు వారి కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ధి సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సూపరిడెంట్ ఏ వి ఎన్ చారి మరియు సత్యనారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com